మంగళవారం 13 మార్చి 61 రిజిస్టర్ నెం. H 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

7—3—1960 హైదరాబాదు సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

అరణ్య చట్టాల ఉల్లంఘన

వాగపట్, మార్చి [illegible] కుడు [illegible] అరణ్యపు [illegible] మాన్ని విరమిస్తున్నట్టు తమ [illegible] రెండు నాళ్ళక్రితమే [illegible] పై ఉద్యమాన్ని విరమించుకున్నారు.

కొయిరాలా బర్మా, చైనాల పర్యటన

[illegible] వెళ్లునా [illegible] ఉదయం [illegible] నేపాల్ ప్రధాని వెంట [illegible] కమ్యూనికేషన్స్ మంత్రి [illegible] పరిశీలనకు ఉన్నారు.

101209

నాగార్జునసాగర్ నిర్మాణాన్ని కేంద్రం తనపరిధిలోకి తీసుకోవాలి

ఆహారధాన్యంలో మిగులుదైన ఆంధ్రకన్నా దీని లాభం మిగతా దేశానికే అధికం

కుడికాలువ ట్యూనల్‌కు ప్రారంభోత్సవంచేస్తూ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి వివరణ

హైదరాబాద్, మార్చి 6

రు.122 కోట్లతో నిర్మింపబడుతున్న బహుళ ప్రయోజనాత్మక నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువయొక్క రెండు సొరంగాలలో ఒకదాని త్రవ్వకానికి రాష్ట్ర పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రారంభోత్సవము చేశారు.

11 వేల క్యూసెక్కుల నీటిని ప్రవహింపచేయు శక్తిగల 4135 అడుగుల పొడవుగల ఈ సొరంగ నిర్మాణానికి రు. 90 లక్షల ఖర్చు కాగలదని అంచనా. కుడివైపుకాలువ పొడవు 276 మైళ్ళు. దీని నీరును చేరవేయగల శక్తి 21వేల క్యూసెక్కులు. ఈకాలువ క్రింద గుంటూరు,కర్నూలు నెల్లూరు జిల్లాలలో 18.58 లక్షల ఎకరాల భూమి సాగుబాటు కాగలదు. రెండవదాని నిర్మాణం తర్వాత చేపట్టబడగలదు.

ఈ ట్యూనల్ నిర్మాణానికి నిన్న ప్రారంభోత్సవంచేస్తూ మంత్రిశ్రీసత్యనారాయణరాజు నాగార్జునసాగర్ జాతీయ ప్రాజెక్టుగా భావించి కేంద్రం దీనిని తన పద్దులో చేర్చుకోవాలని రాష్ట్రప్రభుత్వం తిరిగి కోరగలదని ఎందుకనగా ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యాల విషయంలో మిగులురాష్ట్రమని యీ నాగార్జునసాగర్ క్రింద పేద్యపు నీరు లభించే 84.5 లక్షల ఎకరాల భూమిలోపండే పంట దేశపు కొరత ప్రాంతాలకు సరఫరా చేయడానికేననివివరించారు. ఈప్రాజెక్టువల్ల ఒక్క ఆంధ్రప్రదేశ్ లాభపడటంలేదు. పూర్తి జాతి లాభం పొందనున్నది. అందువల్లనే కేంద్రం దీనిని నేషనల్ ప్రాజెక్టుగా తీసుకొనాలని నేను కోరుతున్నాను] అని అన్నారు వీరు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన కొనసాగాలని రాష్ట్ర ప్రజలంతా కోరుతున్నారన్నారు పి. డబ్ల్యు. డి. మంత్రి. దీని నిర్మాణానికి చాలినంత డబ్బు కేటాయించబడాలనిఅన్నారు.

రాష్ట్ర ప్లానింగ్ మంత్రి పి. రంగారెడ్డి యీ సందర్భంలో మాట్లాడుతూ కేంద్ర విభాగంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు చేర్పబడాలన్న శ్రీ అల్లూరి అభిప్రాయంతో ఏకీభవించారు. రెండవ ప్రణాళికలో దీనికై కేటాయించిన రు. 30 కోట్లు ఖర్చు పూర్తి కాకపోయిన దని, మూడవ ప్రణాళికలో దీనికి మరికొంత ఎక్కువ డబ్బును కేటాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము వంశధార, పోచంపాడు శ్రీశైలము తదితర ప్రాజెక్టులకై డబ్బును కేటాయించవలసిఉన్నది. ఇంకామధ్యతరహా చిన్నతరహా ప్రాజెక్టులెన్నో చేపట్టవలసి ఉన్నది. కాలువల చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. ఎ. నరసింహారావు తొలుత మంత్రులు ఆహ్వానిస్తూ ప్రాజెక్టు డాము నిర్మాణంలోనుకాలువల త్రవ్వకానికోసం 20శాతం పని పూర్తి అయిందన్నారు. రెండవ ట్యూనల్ త్రవ్వకానికి కేంద్ర ప్రభుత్వ అనుమతిని తగినంత పొందాలన్నారు.

నెహ్రూ - చౌఎన్‌లైల సమావేశం

నగర సోషలిస్టుల ప్రకటన

హైదరాబాద్, మార్చి 6

నగర సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మౌలానా అబ్దుల్ సుబ్హాన్ అధ్యక్షతన నేడు జరిగిన పార్టీ సమావేశములో త్వరలోజరుగనున్న నెహ్రూ-చౌఎన్ లైల సమావేశంపట్ల తమ అసమ్మతిని తెలిపారు. భారత భూభాగం కొంత యింకా వారి ఆధీనంలోనే ఉండగా యిరుప్రధానుల సమావేశం భారతదేశానికి అవమానకరమని వీరు ఒక తీర్మానంలో పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడంవల్ల శ్రీ నెహ్రూ తమ మొదటి వైఖరినుండి వెనుకకుతగ్గినారని వీరు అభిప్రాయపడినారు. ఈ విషయంలో సుస్పష్ట విధానాన్ని అవలంబించవలసినదిగా అదే తీర్మానములో శ్రీ నెహ్రూను, భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

భద్రాద్రిరాముని ఆలయ పునర్నిర్మాణం

జంటనగరాలలో రు. 3 లక్షలు సేకరించబడే సూచన

హైదరాబాద్, మార్చి 6

దేవాదాయసహకారశాఖల మంత్రి కల్లూరి చంద్రమౌళి హైదరాబాద్ సికింద్రాబాద్ జంటనగరాలలో భద్రాచలం దేవాలయ పునరుద్ధరణకు రు. 3 లక్షల విరాళాలు సేకరింపబడగలవని ఈ కార్యమునకయి మొత్తం కావలసినడబ్బు రు. 12 లక్షలని తెలిపారు. స్వయంగా మంత్రిగారు ఈ భగీరథ కార్యానికయి రు. 10వేల విరాళాన్ని ప్రకటించారు. భద్రాచలంలో కల్యాణ మంటపం ధర్మశాల నిర్మాణానికేగాక ప్రధానఆలయం దాని అనుబంధ భవనాల వారిపేరుకు గూడా ఈ డబ్బు వాడబడగలదు.

గుంటూరులో నాటుపొగాకు పరిస్థితి

రాష్ట్ర శాసనమండలిలో వ్యవసాయ మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 6

గుంటూరుజిల్లాలోని నాటుపొగాకు పరిస్థితిని వివరించే పత్రాన్ని వ్యవసాయమంత్రి ఎన్. రామచంద్రారెడ్డి నిన్న శాసనమండలికి అందచేశారు. అందులోఈ వివరాలు కలవు,

గుంటూరుజిల్లాలోనిపొగాకుఉత్పత్తిదారులవద్ద రు. 78 లక్షల విలువచేసే 25 మిలియన్ పౌండ్ల నాటు పొగాకు ఉన్నది. దీనిలో 1వ్వర మిలియన్ పౌండ్లుమాత్రమే కొనుగోలు సంస్థలు తీసుకొనేటట్లు కానిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పేరుకొన్న నిల్వలన్నీనే ఉద్దేశ్యంలోతీసు. కేంద్రం మాత్రిను స్టేట్ ట్రేడింగు కార్పొరేషనుద్వారా మిలియనుపౌండ్లపొగాకునుకొంటుంది.

త్రాగేనీరు కొరత

నల్గొండపేట, అమీరుపేట ప్రాంతములలో

హైదరాబాద్, మార్చి 6

ఒకజనానాలుండు నల్గొండపేట అమీరుపేట ప్రాంతములలో త్రాగుడు నీరుకొరకు నల్లాలదగ్గర ప్రతి దినము పోట్లాటలు జరుగుచున్నవి. కారణము పైపులో సరిగా ప్రవహించుద్వారా నీరు రాక కూర్చున్నట్లు తర్కపడవలసి వచ్చినది. పైఅధికారులకు చెప్పినను ఏమి చర్య గయికొనబడములేదు. ఇది వేసవి కాలము వచ్చి నీరు యిచ్చినను సరిగా రాకుంటే ప్రజలలో చాల గందరగోళం లేర్పడగలదు.

ఎ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ నరోత్తమరెడ్డి ఢిల్లీనుండి మొన్న హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.

అఖిలభారత మహిళా మహాసభ

డిసెంబరులో సూరత్‌లో 13వ మహాసభలు

కాన్పూరు, మార్చి 6

వచ్చే డిసెంబరు నెలలో సూరత్‌లో అఖిలభారత మహిళా మహాసభ 13వ మహాసభలు జరుగుతవి. ఈ మహిళా సంఘ గుజరాత్‌శాఖవారు సూరత్‌లో మహాసభల జరుపవలసిందిగా ఆహ్వానించారు.

గుజరాత్ మహిళా మండలి వార్షిక సభలు అహ్మదాబాద్‌లో నవంబరునెలలో శ్రీమతి కుసుమ్ సి. షా అధ్యక్షతన జరుగుతవి.

17 వందల మందికి నిరుద్యోగం

బొగ్గు కొరతవల్ల మూడు పరిశ్రమల మూసివేత

సూరత్, మార్చి 6

ఇక్కడికి 50 మైళ్ళ దూరంలోగల అతుల్ గ్రామంలోని మూడు అనుబంధ పరిశ్రమల్లో పనిచేసే దాదాపు 17 వందల కార్మికులు నిన్న రాత్రినుండి ఆ యూనిట్‌లు మూసివేయబడటం వల్ల నిరుద్యోగంలో త్రోసివేయబడ్డారు.

బొగ్గు కొరతవల్ల ఈ పరిశ్రమలు మూసివేయవలసి వచ్చినదని వీని యజమానులు చెప్పుచున్నారు. ఈ పరిశ్రమలలో రోజుకు రెండున్నర లక్షల రూపాయల విలువచేసే రసాయనికాలు పౌషధాలు అద్దకపు రంగులు తయారవుతాయి. ఈ సంస్థల ప్రతినిధి ఒకరు తమవద్ద మూడురోజులకు సరిపోను బొగ్గు మాత్రమే ఉన్నదని, బెంగాల్ నుండి తమకు బొగ్గు రావడానికి ఒక పది పేనురోజులయినా పట్టగలదని తెలిపారు. బొంబాయిలోని పరిశ్రమల డైరెక్టర్ తమకు బొగ్గును సరఫరా చేయగలిగే పక్షంలో తమ పరిశ్రమల తెరువడానికి అభ్యంతరం లేదన్నారు.

కాందిశీకులనేవారే నేడు దేశంలోలేరు

పునరావాససమస్య విజయవంతంగా పరిష్కరింపబడినదని శ్రీ మెహర్‌చంద్ ఖన్నా

హైదరాబాద్, మార్చి 6

స్థానిక ప్రజలతో కాందిశీకులు కలసిపోవాలని తాము ప్రత్యేక సౌకర్యాలతో వేరొకరుగా భావించడానికి అవకాశమివ్వరాదని కేంద్ర పునరావాస మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా సలహా ఇచ్చారు.

కాందిశీకుల విజయవంతంగా పరిష్కరింపబడినది కావున ఏ ఒక్కరు తమను మేము కాందిశీకులుగా భావించాల్సిన అవసరంలేదని వీరు సూచించారు. ఇక్కడికి 130 మైళ్ల దూరములోగల ఫతేపూర్‌లో 24 పఠాన్ కుటుంబాల సంక్షేమ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. కస్తూర్బా గాంధీ జాతీయ ట్రస్టు హైదరాబాద్ శాఖ ఈ కేంద్రాన్ని నిర్మించినది. ఐదు సంవత్సరాల క్రితం ఈ పఠాన్ కుటుంబాలకు ఇక్కడ పునరావాసం కల్పింపబడినది. నిజాంసాగర్ కాలువక్రింద ఒక్కొక్క కుటుంబానికి ఆరు ఎకరాల భూమి ఇవ్వబడినది. వీరు సద్వినియోగము చేసుకొనడానికి ప్రభుత్వం మరికొంత నిజాంసాగర్ ఫ్యాక్టరీ ఆర్థిక సహాయాన్నిచ్చినది. ఈ భూమిలో చెరకు పండించి వీరు ఫ్యాక్టరీకి సరఫరా చేస్తారు.

ఈ సందర్భమున కేంద్రంలో ఒక ఆరోగ్య విభాగం ప్రసూతి వార్డుతో సహా ఉన్నది. కుటీర పరిశ్రమల ఉత్పత్తి మరియు శిక్షణ కేంద్రం ప్రాథమిక విద్యా పాఠశాల కలవు. వీని నిర్వహణకై కస్తూర్బా ట్రస్టు తగు ఉద్యోగ బృందాన్ని ఇచ్చినది. దేశపు వివిధ భాగాలలో 50 లక్షల కాందిశీకులకు పునరావాస సౌకర్యము కల్పింపబడినదని పునరావాస మంత్రాంగం తన పనిని పూర్తి చేసినందున త్వరలో ఇది ఎత్తివేయబడగలదని, స్వాతంత్ర్యం పొందిన 12 సంవత్సరాలలోగా ఈ కాందిశీకుల సమస్యను పరిష్కరించడం స్వల్పమైన విషయం కాదని శ్రీ మెహర్‌చంద్ ఖన్నా వివరించారు.

దేశపు పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తి శక్తి బాగా పెరిగిందని ఖన్నా అన్నారు. దేశపు అన్ని భాగాలలో పెద్ద పెద్ద డాములు ఫ్యాక్టరీలు నిర్మింపబడుతున్నాయని, సమాజాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, ఇవన్నీ దేశ స్వరూపాన్నే మార్చివేస్తున్నాయని వీరు అన్నారు.

రాష్ట్రంలో సిగరెట్, బీడీ ఫ్యాక్టరీలు

417 ఉన్నట్టు రాష్ట్ర ఎగువసభలో కార్మిక మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 6

రాష్ట్ర ఎగువసభలో నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో సహకారమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి సదాశివన్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూఅంచనాల కమిటీ సహకార శాఖపై తన ఆరవ నివేదికలో అపహరించుకొనేవారి నుండి 7 శాతంకాక 6 శాతం వడ్డీ తీసుకోవాలని సిఫారసు చేసినదని తెలిపారు. ప్రభుత్వం ఈ కమిటీ రిపోర్టును పరిశీలిస్తున్నది.

అదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాల గ్రామీణ సహకార సంఘాలకు పటా 4 లక్షల వెదురుగడల సరఫరా చేయడానికి అవసరమైన ఉద్దేశిస్తున్నదని అధికారులు, మన్యం పరిశ్రమల శాఖమంత్రి పట్టాభిరాం తెలిపారు. పై వికాకర్మ పథకంలోని సహకార సంఘానికి 190వేల వెదురుగడలు సరఫరా చేయబడగలవు. 1958-59 లో ధర్మపురి సంఘానికి 672 వేల వెదురుగడలు సరఫరా చేయబడినవి. ఇది ఆ జిల్లాలోని ఐదు సొసైటీలకు వీనిని అందచేస్తుంది.

మన్నారు జిల్లాలోని ఘన్పూరు పట్టణానికి మంచినీరు సరఫరా కై రు.2.75 లక్షలు ఆంధ్రేరు పథకానికి కావాలని ఒక వేళ్ళ కానమ్ జలాశయం నుండి నీరు తీసుకొనదలచిన రు. 2.52 లక్షలు పడుతుందని మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి తరఫున విద్యామంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మన రాష్ట్రంలో 3 సిగరెట్ ఫ్యాక్టరీలు, 414 బీడీ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీనిలో పాఠశాలకు వెళ్ళే ఈడుగల బాలురు పనిలో చేర్చుకొనబడరని ఆ విధంగా జరిగిన శిక్షార్హం కాగలదని కార్మిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో 111 సరసధాన్యపు దుకాణాలున్నాయని వీరే ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి

సూతనాధ్యక్షుని ఎన్నిక

బొంబాయి, మార్చి 6

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి సూతనాధ్యక్షుని ఎన్నుకొనుటకై ఈనెల 12 వ తేదీన జనరల్ బాడీ సమావేశాన్ని జరుపుతున్నది. ఇప్పటివరకు అధ్యక్షులుగాఉన్న రతిలాల్ ఎం. గాంధీ రాజీనామావల్ల ఈ ఆవశ్యకత ఏర్పడినది.

బాలుర పాఠశాలల్లో బాలికల ప్రవేశం

శ్రీ ఎ. ఎల్. నారాయణ కమిటీ సిఫారసులు

హైదరాబాద్, మార్చి 6

ఆంధ్రప్రాంతంలో ఈ మధ్య ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో తక్కువ శాతం ఉత్తీర్ణులవుతుండటానికి కారణాలనిరూపించుటకు రాష్ట్ర ప్రభుత్వం విజయనగరం మహారాజా కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ డా॥ ఎ.ఎల్. నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల కమిటీ బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఉన్నస్థలాలలో వారిని బాలుర పాఠశాలలందు చేర్చుకొనడం పూర్తిగా ఆపివేయించాలని సిఫారసు చేసినది. బాలుర పాఠశాలలందు విద్యార్థులసంఖ్య 750 కి, బాలిక పాఠశాలలయినచో 500 మించరాదని ఒక క్లాసు లేక సెక్షన్‌లో విద్యార్థుల సంఖ్య క్రింది తరగతులయితే 35, పై తరగతులయితే 40 మంది ఉండవచ్చునని సూచించినది.

ఈ కమిటీయొక్క మిగతా ఇద్దరు సభ్యులు రంగారావు నాయుడు ఆంథోనిరెడ్డి.

ఈ కమిటి ప్రధాన రిపోర్టుమరియు అది తొలుత విడుదల చేసిన ప్రాథమికపాఠం శాసనమండలికి అందచేయబడినది. ఈ కమిటీ ప్రాథమిక విద్య మరియు సెకండరీవిద్య పర్యవేక్షణకు వేర్వేరు ఏజన్సీలు ఉండవలసిన ఆవశ్యకత కలదని అభిప్రాయపడినది. ఉపాధ్యాయులకై ఆయా స్థానాలందు తగినన్ని శిక్షణ పాఠశాలలుగూడాఉండాలని కోరినది. పాఠశాలలందు లైబ్రరీలపెంచి విద్యార్థులలో పఠనాసక్తిని అభివృద్ధి పరచాలని ఏవైనా పాఠశాలలందు షిఫ్టుసిస్టం ఉన్నదానిని రద్దుచేసి క్రొత్తపాఠశాలల నెలకొల్పాలని సిఫారసు చేసినది. ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిని సాంఘిక ప్రతిపత్తిని అభివృద్ధి పరచుటకు వేతనపు స్కేళ్ళు ఆకర్షకంగా ఉండాలని కోరినది. ఇంకా ఈ కమిటి పలుఉపయోగకరమైన సూచనలు చేసినది.

ఇండో-పాక్ వివాదాలపై సంప్రదింపులు

లండన్‌లో కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం సందర్భంగా సాధ్యం కావచ్చు

కరాచీ, మార్చి 6

మే 3 వ తేదీన లండన్‌లో ప్రారంభం కాబోయే కామన్‌వెల్తు ప్రధానుల సమావేశ సందర్భంగా మిగిలిఉన్న ఇండో-పాకిస్తాన్ సమస్యలపై పాక్ అధ్యక్షులుఅయూబ్‌ఖాన్, ప్రధానిసెహ్రూల సంప్రదింపులు జరపడం ఖాయమని భావింపబడుచున్నది. ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ వెంట లండన్‌కు పాక్ విదేశాంగకార్యదర్శి ఇతరులు వెళ్ళుతున్నారు.

లండన్‌కు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఏప్రిల్ 29 న బయలుదేరుతున్నారు. ప్రధానిసెహ్రూ ఏప్రిల్ 30న లండన్‌కు ప్రయాణమవుతారు. ఈవిధముగా వీరు రెండురోజులపాటు కామన్‌వెల్తు ప్రధానులసమావేశంలోప్రారంభము కావడానికి ముందుగా ఉభయ దేశాలకు సంబంధించినఅంశాలపైచర్చలు జరుపుకొనడానికి అవకాశంలభిస్తున్నది. ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ వెంట లండన్‌కు పాక్ విదేశాంగకార్యదర్శి ఇతరులుల్లా వెళ్ళుతున్నారు.

బస్సు నదిలోపడి 16 గురి మృతి

శాంతాఫి, మార్చి 6

ఒక ప్రయాణీకుల బస్సు రోడ్డునుండి ప్రక్కనగల రోలస్టయిగా నదిలో పడటంవల్ల 16 గురు ప్రయాణీకులు నీటమునిగి చనిపోయారు. మరో ఎనిమిది మందికి గాయాలు తగిలాయి. నలుగురు మాత్రం ఈ ప్రమాదంనుండి తప్పించుకొన గలిగారు.

అఫ్గానిస్థాన్‌కు రష్యా సహాయం

మాస్కో, మార్చి 6

ఈమధ్య కాబుల్‌లో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అఫ్గానిస్థాన్‌కు ఎట్టి రాజకీయ షరతులు లేకుండా ఆర్థిక సాంకేతిక సహాయాన్ని తాము ఇవ్వగలమని ప్రకటించారు.

బస్సుబోల్తాపడి ఇరువురి మృతి

19 మంది గాయాలు

అహ్మదాబాద్, మార్చి 6

సబర్‌కాంత జిల్లాలోని హిమన్‌నగర్ ప్రాంతంలో స్టేటుట్రాన్స్‌పోర్టు బస్సు ప్రమాదానికి గురి అయినందున ఇరువురు స్త్రీలు మరణించారు. 19 మంది గాయపడినారు. గాయపడిన వారిలో ఆరుగురుస్త్రీలు కలరు. రోడ్డు పక్కనగల లంకలోని ఈ బస్సు పడటము వలన ఇట్టి దుస్థితి ఏర్పడినది. గాయపడిన వారు ఆస్పత్రిలో చేర్పబడినారు. వీరిలో ఆరుగురిస్థితి ఆందోళనకరంగా ఉన్నది.

పన్నా వజ్రాలగనుల జాతీయీకరణ

అనతికాలంలోనే సంభవము

భోపాల్, మార్చి 6

మధ్యప్రదేశ్‌లోని పన్నావద్దగల వజ్రాలగనులు త్వరలో జాతీయం చేయబడగలవని అధికారికంగా తెలుస్తున్నది.

జాతీయ గనుల అభివృద్ధికార్పొరేషన్ ఈ వజ్రపు గనుల పబ్లిక్ విభాగంలోనికి తీసుకొనడానికి అప్పటికే తగు చర్యలు తీసుకొంటున్నది. ఈకార్పొరేషన్ చైర్మెన్ ఈమధ్యనే భోపాల్ వచ్చి రాష్ట్రప్రభుత్వ సంపదలమంత్రి ఎస్.ఎన్. శర్మతో సంప్రదించారు.

కార్పొరేషన్ ఈగనుల జాతీయం చేయడానికి తొలిచర్యగాఇవి వ్యాపించి ఉన్న 45 చదరపు మైళ్లలో త్రవ్వకాల జరుపుటకు లైసెన్సుకోరకై రాష్ట్రప్రభుత్వానికి అప్లైచేయగలదు. కార్పొరేషన్ పన్నులో తన ఆఫీసును ఏర్పరచుతుంది. యాంత్రిక మరియు శాస్త్రీయ పద్ధతుల్లో వజ్రాలు త్రవ్వబడుతవి. రాష్ట్రప్రభుత్వానికి తగు రాయల్టీ ఇవ్వబడుతుంది. రష్యన్ నిపుణులు ఈగనుల పరిశీలించి ఇక్కడ వజ్రాల నిలువలు చాలా కలవని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

రాజకోట్‌లో ఏ. సి. సి. అధ్యక్ష కార్యదర్శుల సమావేశం

కొత్తఢిల్లీ, మార్చి 6

రాజకోట్‌లో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశాన్ని ఏప్రిల్ ఒకటవ తేదినుండి మూడురోజులపాటు కాంగ్రెసు అధ్యక్షులు ఏర్పాటుచేస్తున్నారు. ఈ సమావేశాలకు ప్రధాని నెహ్రూ గూడా హాజరుకాగలరని భావింపబడుచున్నది.

నెలకు 5 వేల గడియారాలు

ఇండియాలోనే ఉత్పత్తిచేసే యేర్పాట్లు

టోకియో, మార్చి 6

నెలకు 5 వేల గడియారాలను ఉత్పత్తిచేసే యంత్రసామగ్రిని వచ్చే జూన్ మాసములో భారత దేశానికి పంపించనున్నట్లు జపాన్‌లోని మిన్ టోయో క్లాక్ ఫ్యాక్టరీ నేడు ఒక ప్రకటన చేసినది. 3 కోట్ల 50 లక్షల యెన్‌లు (జపాను నాణాలు) విలువ గలిగే ఇటువంటి ఉత్పాదక యంత్రసామగ్రి ఈ విధంగా జపానునుంచి విదేశాలకు పంపడం యిదే మొదటిసారి. ఇటువంటి యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకొనుట భారతదేశానికి కూడ యిదే మొదటిసారి. మూడు అంచలలో ఈ యంత్ర సామగ్రి దిగుమతి కాగలదు. ఒక జపాను ఇంజనీయర్ కూడ మొదటిసారి దిగుమతి కానున్న యంత్ర సామగ్రితోనే ఇండియాకు వెళ్ళగలడు. ఈ యంత్రాగారాన్ని నడుపుటకు తగు శిక్షణ పొందుటకై ఇద్దరు భారతీయులు డిసెంబరు మాసంలో జపాన్ రాగలరు.

ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయం

ఆక్సుఫర్డు, మార్చి 6

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయ ఛాన్సలర్‌గా ఎన్నికయినారు. ఈతనితో పోటీచేసిన సర్ ఆలివర్ ఫ్రాంక్సు ఓడిపోయాడు. మాక్మిలన్‌కు ఈ పోటీలో 1976 ఓట్లురాగా సర్ ఆలివర్‌కు 1697 ఓట్లు వచ్చాయి.

నేడే నగరానికి కృష్ణమీనన్ రాక

హైదరాబాద్, మార్చి 6

రక్షణ మంత్రి వి. కె. కృష్ణమీనన్ రేపు హైదరాబాద్ వస్తున్నారు. ఇక్కడికి రాగానే భూ మరియు విమాన యుద్ధ నిర్మాణ పాఠశాలను వీరు సందర్శిస్తారు. ఆ తర్వాత సికింద్రాబాద్‌లో ఉస్మానియా కళాశాల యొక్క ఆర్ట్సు అండ్ సైన్సు విభాగానికి శంకుస్థాపన చేస్తారు. నేషనల్ కెడెట్ కోర్‌ను విస్తృతపరచే విషయమై ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌ను కళాశాలల ప్రిన్సిపాల్‌లను కలిసి మాట్లాడుతారు. పిల్లికి వెళ్ళుచుండు విద్యార్థుల సమావేశంలో పాల్గొంటారు.

ఎవరెస్టు శిఖర ఆరోహణ బృందం

నేపాల్ భూభాగంలో ప్రవేశం

ఆయ్‌నగర్, మార్చి 6

ఎవరెస్టు శిఖరారోహణకు ఉద్యమిస్తున్న నోలి భారత పర్వతారోహక బృందంలోని పదహారుగురు సభ్యులు మూడు వందల మంది షర్పాలు, పోర్టర్లు నేడు ఇక్కడి నుండి బయలుదేరి నేపాల్ భూభాగంలోకి ప్రవేశించారు. రేపు మరో నలుగురు పర్వతారోహకులు మూడు వందల మంది పోర్టర్లు బయలు దేరుతారు

పురపాలకసంఘ ఆరోగ్యశాఖ

ప్రత్యేకోద్యోగి తనఖీ

విజయవాడ, మార్చి 6

పురపాలక సంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్‌సింగ్ అనుకోకుండా పురపాలక సంఘ ఆరోగ్యశాఖ కార్యాలయానికి వెళ్ళి ఖజానాకుంటులు వేసి కొన్ని ఫియిళ్ళను తనఖీ చేశారు. వివరాలు తెలియలేదు శ్రీ అజిత్‌సింగ్ ఇటీవలనే రెవిన్యూశాఖను, విద్యుచ్ఛక్తిశాఖను పరిశీలించి లోటుపాటులను వెలికి తీసి బిల్లు కలెక్టర్‌లను సస్పెండు చేసినసంగతి పాఠకులకు విదితమే. (స్టాఫ్)

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మహాసభలు

విజయవాడ, మార్చి 6

ఏప్రిల్ నెలలో ఆంధ్రప్రదేశ్ హరిజన, హరిజన క్రైస్తవ మహాసభలుజరపాలని ఇక్కడ జరిగిన కార్యవర్గసమావేశంలో నిర్ణయించారు. ఈ సభలో పాల్గొనవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యనూ, పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరిసత్యనారాయణరాజునూ కేంద్రాహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్‌నూ ఆహ్వానించామని శ్రీఅప్పికట్ల జోసెఫ్ తెలుపుతున్నారు.

పాణ్యం హైస్కూలు వార్షికోత్సవం

కర్నూలు, మార్చి 6

నంద్యాల తాలూకా పాణ్యంగ్రామంలో జిల్లాపరిషత్తు హైస్కూలు వార్షికోత్సవము జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ప్రారంభించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీజి.వి నరసింహారావు స్వాగతం తెల్పారు. హైస్కూలు భవన నిర్మాణానికై ప్రజలు విరాళాల రూపంగా సహకరించాలని శ్రీ విజయ భాస్కరరెడ్డి కోరారు. విద్యార్థులు మనస్సు పవిత్రతతోను, దైవస్వరూపంతోను కలిగినవని కాబట్టిప్రతి విద్యార్థి విద్యవల్ల విజ్ఞానాన్ని సంపాదించి దేశపురోభివృద్ధికి పాటుపడాలని శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య తెల్పారు.

ఆత్మకూరులో

ఆత్మకూరు జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవమును జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి నిన్నటి రోజున చేశారు. ఈ సందర్భంలో జిల్లా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి విద్యార్థుల కర్తవ్యమును గురించి ప్రసంగించారు, ప్రధానోపాధ్యాయులు స్వాగతంతో పాటు హైస్కూలు అభివృద్ధినిగురించి వివరించారు. ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచారు. వినోద ప్రదర్శనములు జరిగినవి.

(మా. వి.)

ఖైదీ ఉరితీత

హైద్రాబాద్, మార్చి 6

1959 జనవరి 16 వ తేదీన అప్పల స్వామి మరియు అతని భార్య అచ్చమ్మను తుపాకితో కాల్చిచంపినందుకు గాను విశాఖపట్టణం సెంట్రల్ జైలులో శ్రీకాకుళంజిల్లా చిట్టకోట బొడ్డవలసకు చెందిన ఎస్. సత్యనారాయణ అను నాతను ఉరి తీయబడినాడు.

హైదాబాద్ పీలుపు

మీ బాధల నివారణకొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అతీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, పొరడకాళ్ళు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అని మూత్ర వ్యాధి మొదలగు దీర్ఘవ్యాధులనిర్మూలనకు-

హైద్రాబాదునందు

ప్రతి నెల 9 వ తేదీ

(సా॥ 9-0 నుండి 7-30 వ॥)

రాజ్‌మహల్ హోటల్,

కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

రుద్రపీఠ- భక్తకూట సమావేశం

హన్మకొండ, మార్చి 6

గత సంవత్సరములందు వలనే ఈ సంవత్సరముసైతము శ్రీ రుద్రేశ్వర భక్తకూటమువారిచే హన్మకొండలో దిగువ సూచించినట్లుగా కార్యక్రమం నడుపబడినది. ఈ భక్తపీఠము సుమారెనిమిదివందల యేబది సంవత్సరముల క్రితము స్థాపితమైనది అని చారిత్రక దృష్టాంతము కలదు.

బ॥ శ్రీ చాగంటి శాస్త్రి లింగశాస్త్రిగారి పర్యవేక్షణలో సుమారు 9 గంటలకు ప్రొద్దున వరంగల్ పట్టణ భక్తబృందముమారును ఈ రుద్రేశ్వర భక్తకూటమువారునుకలిసి శ్రీసిద్ధేశ్వరాలయకుండమునస్నానాదికమాచరించి యింటైన ఊరేగింపుతో సహస్రసంభ మంటపాలయమున శ్రీ రుద్రేశ్వరునికి శతఘటాభిషేకముతో భజనలొనర్చిరి.

కార్యక్రమము ననుసరించి సాయంకాలమందు హనుమకొండ చౌరాస్తాలోనున్న శ్రీ॥ శే॥ గంగాధరుగారి భవనములో బహిరంగసభ సుమారు 7గంటలకు ప్రారంభమయ్యెను. ఈ సభకు శ్రీ విశ్వనాథ వేంకటేశ్వరులుగారు అధ్యక్షులుగా నెన్నుకోబడిరి. ఆచారానుసారముగా శ్రీ రుద్రేశ్వరపీఠమునకు శ్రీ విశ్వనాథ వెంకటేశ్వరులుగారును, శ్రీ వాసుదేవర పీఠమునకు శ్రీమాన్ దూపాటి వెంకటరమణాచార్యులువారును, శ్రీ సూర్యదేవర పీఠమునకు శ్రీ ఉదయరాజు శేషగిరిరావు ఎం.ఏ. గారును అధ్యక్షతలు వహించిరి.

శ్రీవెంకటేశ్వరులుగారు ఓంప్రథమున శ్రీ రుద్రేశ్వర మహిమ నుగ్గడించిరి. శ్రీమాన్ రమణాచార్యులవారు శాసన చరిత్రనుగూర్చి విపులమైన వ్యాఖ్య గావించిరి. శ్రీ ఉదయరాజు శేషగిరిరావుగారు సూర్యుని మహిమాభివర్ణనము తమ పాండితీ ప్రకర్షముచే నొనర్చి శ్రోతల కానందము గలిగించిరి. వెంటనేభక్తకూటపు కార్యదర్శిగారగు శ్రీ సోర బాలయ్యగారు సుమారెనిమిది వందల యేబది సంవత్సరములకు పూర్వము రామేశ్వర దీక్షితులచే స్థాపింపబడిన శ్రీ రుద్రేశ్వర పీఠపు వారసత్వము శిష్యపరంపరగా తనకెట్లు లభించినది తెలిపిరి. ఈ సమావేశమున సుమారువంద మంది శ్రోతలు పాల్గొనిరి. ఉపన్యాసముల వివరము దిగువ నుదాహృతములు.

సంస్కృత కళాశాల వరంగల్‌లో అధ్యాపకులైన శ్రీ ఉదయరాజు శేషగిరిరావు ఎం.ఏ. గారు బమ్మెరపోతనామాత్యుని కవితా విశేషముల గురించి మాట్లాడిరి. శకట లేఖదోషములు శ్రీమద్భాగవతమున పోతరాజుచే దొరలినవి కావని నిరూపించి అతడు సహజ పాండితీ మండితుడై అనేకాలంకార శోభితముగ భక్తిరస ప్రధానముగా మృదుమధుర శైలిలో భాగవతమును రచించెనని వెల్లడించిరి.

వరంగల్ ఆర్ట్సు కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేయు శ్రీ సుబ్రహ్మణ్యం ఎం.ఏ. గారు సోమనాథుని కవితా విలాసమును గురించియు నతడవలంబించిన కావ్యనిర్మాణ పద్ధతి గురించియు బసవ పురాణము నుండియు "పండితారాధ్య చరిత్ర" నుండియు ఉదాహరణముల గైకొని గంభీరోపన్యాస మొనర్చి సోమనాథుని ప్రతిభను ప్రకాశింపజేసిరి.

పిదప పైన నుదహరింపబడిన కళాశాలలో సంస్కృతాధ్యాపకులుగా పనిచేయుచున్న శ్రీ పరిమోదులాల్ ఎం. ఏ. గారు సంస్కృత భాషలో "రస చర్చ" గావించిరి. రమ్యతరమైన ఘట్టములను "అభిజ్ఞాన శాకుంతల"ము నుండి తీసికొని మిక్కిలి హృదయంగమముగ రమ్యోపమానములతో కవికుల తిలకుడగు మహాకవి కాళిదాసుడు రసోత్పాదనమెట్లు కావించెనో వ్యాఖ్యానించిరి.

సాంకేతిక పాఠశాల వరంగల్‌లో ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న చోల్లేటి నృసింహశర్మగారు "కాకతీయుల వాఙ్మయము" గూర్చి విపులమును తేటతెల్లమగు లిఖితోపన్యాసమొనర్చిరి.

తర్వాత వివిధ ప్రభుత్వ పాఠశాలలందు సహాయోపాధ్యాయులుగాను ప్రధానోపాధ్యాయులుగాను పనిచేసి ప్రస్తుతము ఉపకారవేతనము విశ్రాంతి నందుచున్న శ్రీ గొట్టుముక్కల రాధాకృష్ణరావుగారు భక్తిపీఠ కార్యదర్శి కోర్కెపై ఉపన్యాసము లిఖితరూపము కావింపబడినదనియు భక్తపీఠ కార్యకర్తలు ఏకగ్రీవముగా ప్రియత్నించి యొక వైదిక విద్యాలయము స్థాపించియు నొక సాహిత్య సంఘిక నడుపగడంగిన నెంతయో బాగుండునని సూచించుచు "బ్రహ్మసూత్రము"ల నిర్మాణము గురించియు తదధ్యాయముల విషయము గురించియు సంగ్రహముగా సమీక్షించి యేతద్రచ్ఛిమ్మ సూత్రములు సమస్తవ్యాఖ్యలు చదివికొని తన్మార్గ మనుష్ఠించి ఆత్మజ్ఞాన సిద్ధి వడసి భవబంధము నొడబాపుకొనయత్నింపవలెననియు నవ్వి అవశ్యానుష్ఠాన యోగ్యములనియు వారి ప్రాశస్త్యము నుగ్గడించిరి. బ్రహ్మసూత్రకారుడు శ్రీ వేదవ్యాసుడనియు కావునచే వానికా మహిమ కలిగినదనియు తెల్పిరి.

పిదప ఎ. వి. హైస్కూలులో వరంగల్‌లో ఆంధ్రపండితులయిన శ్రీహరి రాధాకృష్ణమూర్తిగారు ఈశ్వరభక్తిని గూర్చి ముచ్చటించిరి. శ్రీ మద్భగవద్గీతనుండియు నారద సూత్రముల నుండి ఉదాహరణల్లోకముల గయికొని కర్మ, జ్ఞాన, యోగ, మార్గములకంటె సులభతరమయిన మార్గము భక్తియని నిరూపించిరి.

శ్రోతలుకోరగా శ్రీ రుద్ర సీతాధిపత్యము వహించిన శ్రీ విశ్వనాథ వేంకటేశ్వరులుగారు "శివరాత్రి" మహిమనుగూర్చి యిట్లుతెల్పిరి. శివరాత్రి ప్రతిదినము సంభవించ ననియు నేడు మహాశివరాత్రి యనియు శివుడు పురుషుడు రాత్రిమాయాశక్తియనియు శక్తిపురుషుల సంబంధము అవినాభావమనియు ఈ పరిజ్ఞానము వేగాక దాయకమనియు వెల్లడించిరి.

సభా సమావేశకర్తయగు శ్రీ సోర బాలయ్యగారు పీఠాధిపత్యము వహించినవారికిని ఉపన్యాసపండితులను యథోచితముగా సత్కరించిరి.

మచిలీపట్టణం రైస్‌మిల్లు కార్మికుల సమ్మె

హైద్రాబాద్, మార్చి 6

మచిలీపట్టణంలోని విజయలక్ష్మి రైస్‌మిల్సు కూలీలు పన్నెండుమందిని తొలగించినందుకు ఆక్షేపణసూచకంగా ఈ మిల్లులో పనిచేసే 450 మంది పని వారలలో 150 మందికైగా సమ్మె జేస్తున్నారు. వీరు తొలగింపబడిన కార్మికుల తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రంథాలయ పితామహా గాడిచర్ల మృతికి సంతాపం

గుంటూరు, మార్చి 6

గత అర్ధశతాబ్దముపైగా ఆంధ్రదేశములోనేమి, భారతదేశము నందేమి రాజకీయములయందు అఖండసేవ యొనర్చిన కురువృద్ధులు, త్యాగశీలురు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారి మరణమునకు విలపిల్లని వారుండరు.

శ్రీ హరిసర్వోత్తమరావు గారు ఆంధ్రోద్యమమునకు ఆది పురుషులు. గ్రంథాలయోద్యమ పితామహులు, కాంగ్రెసునందు 1905 లోనే ప్రవేశించి జైలుశిక్ష ననుభవించిన తొలి ఆంధ్రుడు. ఆంధ్రభీష్ముడు, వయోజన విద్యావ్యాప్తికి వారు గావించిన ప్రచారము, ప్రబోధము అపారము. వీరి జీవితము నందెక్కువ భాగము గ్రంథాలయోద్యమమునకు వినియోగించిన నిరాడంబరవ్యక్తి. వీరి మరణము వలన గ్రంథాలయోద్యమమునకు గొడ్డలి పెట్టు.

ఇట్టి మహామహుని కోల్పోవుట గ్రంథాలయాభిమానులకు, ఆంధ్రప్రజానీకమునకు తీరనినష్టము. శ్రీహరి సర్వోత్తమరావుగారి పవిత్ర ఆత్మ శాంతి నొందుగాతయని కోరుతూ, వారి కుటుంబమునకు సానుతాపము గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్తగారు ప్రకటించుచున్నారు-

అగాదిర్ పట్టణశిథిలాలు హృదయ విదారకమైన దృశ్యాలు

ఇనజ్‌గేన్, మార్చి 6

భూకంపం సంభవించిన అగాదిర్ పట్టణంలో సహాయతా చర్యల నిర్వహిస్తున్న యువరాజు మౌలేహసన్ పదివేలకుపైగా ఈ మహోపద్రవంలో మరణించి ఉంటారని తెలిపారు. నాలుగువేల శవాలు ఇప్పటివరకు వెలికి తీయబడినాయి. కనీసం ఇంకొక 8 వేల శవాలయినా కూలిపోయి పడిన భవనాల శిథిలాల్లో ఇరుక్కొని తీయడానికి వీలులేకుండా ఉండిపోయినాయి. అగాదిర్ పట్టణ మధ్యభాగములోకల ఒకహోటల్ శిథిలాలనుండి భూకంపం జరిగిన 80 గంటల తర్వాత ఇద్దరు యువతులు వెలికితీయబడినారు. వీరిలో ఒకయువతికి కొద్దిగాగాయాలు తగిలాయి. చిక్కిపోయిన వారికై వెదకుతున్న సందర్భంలో వీరిముల్గులు వినరాగా వెంటనే ఆ ప్రదేశంలో కూలిపడిన కుప్పల మూడుగంటలసేపు త్రవ్వితీసినగాని వీరిని వెలికితీయగలగడానికి వీలుకలుగలేదు. ఇప్పటికే శవాలన్నీ సూర్యుని తీక్షణమైన వేడికి నష్టపోకుండా నుండి వచ్చే వేడి గాడ్పులకు క్రుళ్ళిభరింపరాని దుర్వాసనకొడుతూ వివిధ రకాల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఏర్పడినది. అందువల్ల ఇంకా చిక్కుకొని పోయిన వారికై వెదకే ప్రయత్నాలు విరమించబడినవి. పాలికాప్టర్ల నుండి అంటువ్యాధులు ప్రబలకుండా రసాయనిక ద్రవ్యాలు ఈ శిథిల పట్టణంపై చల్లబడుతవి. ఈ ప్రాంతంలో మరో రెండుసార్లు స్వల్పముగా భూమి కంపించినది.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల విద్యార్థి ప్రథమ మహాసభ

గుంటూరు, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల విద్యార్థి మహాసభలు హిందూ కాలేజీలో ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శిగారైన శ్రీ మంతెన వెంకటరాజుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారిచే సభ ప్రారంభించబడినది. ఆహ్వానసంఘ కార్యదర్శియైన శ్రీ కె. పాండురంగారావు స్వాగతము చెపుతూ శ్రీ మంతెన వెంకటరాజుగారు, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి వంటి ప్రముఖులు మా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల విద్యార్థి మహాసభలకు విచ్చేసినందుకు దానిని మా విద్యార్థులు అదృష్టముగా భావించుచున్నామనియు, మాచే చేయబడు తీర్మానములు మొదలగు విషయములు సావధానముగావిని మా విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడగలరని ఆశించుచున్నామనిరి. శ్రీ ఎల్. సుబ్రహ్మణ్యంగారిచే మంత్రివర్యులకు స్వాగత పత్రము సమర్పించబడినది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖా మాత్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు మాట్లాడుతూ వెనుకబడిన జాతులవారు విద్యాది తదితర రంగములలో వెనుకబడి యుండనక్కరలేదనియు, వెనుకబడిన తరగతుల భవిష్యత్తుతో యావచ్ఛారతదేశ భవిష్యత్తు ముడిబడియున్నదనిరి. మేమందరము వెనుకబడిన తరగతియంటూ ఈ దేశములోలేదను పర్యదినము ఎప్పుడు వస్తునాయని కలలుకంటూ వుంటామనిరి. అందుకు ప్రభుత్వముతో మీరందరు సహకరించిన రోజునే అది వీలుబడునని నుడివిరి. భారతదేశము పారిశ్రామికవంతము కావలసిన యవసరము ఎంతైనా కలదనిరి. కాని ఆంధ్రదేశము యీ విషయమున వెనుకబడియున్నదన్నారు. అమెరికాలో పరిశ్రమలు అభివృద్ధి చెందినవి. అందుచేత సాంకేతిక ప్రవీణుల ఆ పరిశ్రమలలో ఉద్యోగములు చేయుటకు అంగీకరింతురు. ప్రభుత్వము అక్కడ యింజనీర్లను, డాక్టర్లను, ఉద్యోగములలోనికి ప్రతిమిలాడి తీసుకొని రావలసి వస్తుందన్నారు. మన దేశములో అలాకాదు, ప్రభుత్వ ఉద్యోగములపట్ల వ్యామోహము మెండు, మన విద్యార్థులు కలెక్టర్లుగాను, రెవెన్యూ యిన్స్పెక్టర్లుగాను మున్నగు ఉన్నతమైన ఉద్యోగములందు వ్యామోహములధికమనిరి. ప్రజాస్వామ్యములో అలాంటి వ్యామోహము ఉండకూడదన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలనియు, సాంకేతిక విద్యకు ప్రాముఖ్యత నిచ్చిన రోజుననే నిరుద్యోగము పోవునన్నారు. దేశశ్రేయస్సుకు అర్హులు విద్యార్థులకంటె సాంకేతిక విద్యార్థుల ప్రవీణత నేడవసరమన్నారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థులైన మీరు మీ కోసము, దేశము కొరకు తపస్సుచేసి చదవండి. మీకు అనేక యిబ్బందులున్నాయని మాకు తెలుసు. మీ కష్టాలన్ని తీర్మానముల రూపములో తెలియజేస్తే ప్రభుత్వము సహాయము చేయుటకు ప్రయత్నిస్తుందన్నారు. మేముకూడ మీకు కావలసినంత సహాయము చేస్తామన్నారు. గాంధీజీ కలలు గన్నట్లు వెనుకబడిన తరగతులవారికి ఎంతోమేలు జరుగగలదన్నారు. గుడివెలలో పుట్టిపెరిగి పేద కుటుంబమునుండి వచ్చిన మీ వెనుకబడిన జాతులకు సంబంధించిన విజ్ఞానవంతుడగు ఒక హరిజనుడు భారతదేశములో పెద్ద రాష్ట్రములలో నొకటైన మన ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అయినారు. ప్రతిభావంతులైన వారు వెనుకబడిన కులాలలో పుట్టినా ఏనాటికైననూ ముత్యములా ప్రకాశిస్తారన్నారు. గాంధీజీ చెప్పినవన్ని నూటికి నూరుపాళ్ళు జరుగునున్నాయని ధైర్యముగా చెప్పలేకపోయినను వర్ణ విచక్షణలేని సమాజము కోసము ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

ఉపన్యాసాన్ని శ్రీ రాజుగారు ముగిస్తూ మీ వెనుకబడిన తరగతుల విద్యార్థులందరు దీక్షతోజదివి ప్రతిభావంతులై దేశసౌభాగ్యముకొరకు సేవ జేయాలని యాశిస్తూ మీకు మేము చేయగలమని వాగ్దానమిచ్చారు. అధ్యక్షుడు విద్యార్థులకు శుభాశీస్సులు తెలియజేసిరి. కార్యదర్శి వందన సమర్పణముతో సభ ముగిసినది.

మంత్రుల కార్యక్రమానంతరము శ్రీ కుందేటి సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన విద్యార్థి మహాసభప్రారంభమైనది. అందు ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ కె. పాండురంగారావు తన రిపోర్టులో యీ సమాజస్థాపన ఉద్దేశ్యమును అందు ముఖ్య తీర్మానములను విద్యార్థి కర్తవ్యములనుగూర్చి తెలియజేసిరి.

యీ క్రిందివారిని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల విద్యార్థి సంఘమునకు కార్యవర్గమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీ వి. కొండయ్య తిరుపతి యూనివర్సిటీ.

గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్

శ్రీ గొట్టిపాటి ఆనందరావు ప్రకటన

గుంటూరు, మార్చి 6

గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెసు సంఘ అధ్యక్షులు గొట్టిపాటి ఆనందరావు యీ క్రింది ప్రకటన చేస్తుయున్నారు.

వ్యవసాయ కూలీలందరు ఐక్యతతో వ్యవసాయ కూలీ కాంగ్రెసు సంఘంలో చేరి వ్యవసాయ కూలీలకు కావలసిన వసతులను గూర్చి మన ప్రభుత్వము వారికి విన్నవించుకొనుటకు ఇది ఒక మహత్తరమైన తరుణము. మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు వ్యవసాయ కూలీ సంఘమునకు చెందినవారు హరిజన కుటుంబములో జన్మించినటువంటి శ్రీ దామోదరం సంజీవయ్యగారు ఇప్పుడు మన రాష్ట్రమునకు పరిపాలనా దక్షత వహించవలసినదిగా ఏర్పాటు చేసిన మన నాయకులకు మన కృతజ్ఞత తెలుపుచూ మనమందరము కాంగ్రెస్ సంఘములో చేరి కాంగ్రెసు సభ్యత్వమును విరివిగా తీసుకొని కాంగ్రెసు సంఘములలో బాధ్యతగల పదవులకు మనముకూడ ఎందులకు హర్హులము కాము అని నిరూపింపవలెను. మనము ఎప్పుడు కాంగ్రెసు సంఘమునకు దూరముగా యుంటామో అప్పుడే మనలను సరియైనటువంటి జనము క్రింద లెక్కకురాము. మన దేశంలో నూటికి డెబ్బది ఐదుమందిగల వ్యవసాయకూలీ తరఫున ఒక్క శాసన సభ్యుడైనా పంపుకొనుటకు మనకు ఇంతవరకు శక్తిరాలేదు. ఇందుకు మన సంఘము యొక్క బలహీనతవలన అని చెప్పక తప్పదు. కొన్ని సంవత్సరముల నుండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకూలీ కాంగ్రెసు సంఘం పనిచేస్తుయుంది. యీ సంఘమునకు నాయకత్వము వహించినటువంటివారు మేధావులు రాజకీయ పరిజ్ఞానము గలవారుకూడ యీ సంఘమునకు అధినేతలుగా యున్నారు. కాని పనిమాత్రం సున్న. దీనికి కారణము మన నాయకులు యీ సంఘమును సరిగా నడపనందువలన పేరుకు మాత్రం సంఘముగా యుంది కాని కార్యరూపమునకు వచ్చే సరికి యీ సంఘము యింతవరకు సరిగా పనిచేయటములేదు అని కాంగ్రెసు అగ్రనాయకులు యింతవరకు గుర్తించలేదుకదా. ఇందుకు కారణము మనము సరిగా పనిచేయకపోవటమే నూటికి డెబ్బదిఐదు మంది గల వ్యవసాయ కూలీల నందరిని యీ సంఘములోకి సమీకరించినపుడే యీ సంఘమును ఆంధ్రప్రదేశ్‌లో ఒక మహత్తర సంస్థగా రూపొందవలె నంటే జిల్లా సంఘములు, తాలూకా సంఘములు కష్టపడి పనిచేయగల వారిని ఏర్పాటుచేసి పనిచేసినప్పుడే మామూలు కార్యకర్తలుగా యున్నటువంటి వ్యవసాయ కూలీ యువకులందరిని సమీకరించుటకు వీలుకలుగును కాని వ్యక్తులమీద ఆధారపడి సంఘమును ఏర్పాటుచేయుట ఎప్పటికి మంచిదికాదు వ్యవసాయకూలీ కాంగ్రెసు నాయకులందరు ముందుకువచ్చినానాడే నేటి వ్యవసాయ కూలీలు అనుభవించుచున్నటువంటి దుస్థితిని తొలగించుటకు వీలు పడును. వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించుటకు ప్రభుత్వమువారు ఒక కమిటీని వేసియున్నారు. కాని ఇంతవరకు ఆ కమిటీవారు ఏలాటి నిర్ణయము తీసుకొని యుండలేదు. కాన వ్యవసాయకూలీ కాంగ్రెసుసంఘ నాయకులు శాసన సభ్యులుగా యున్నటువంటివారు యీ విషయములోతగు శ్రద్ధ వహించి వ్యవసాయ కూలీల కనీస వేతనాలను వెంటనేప్రభుత్వము వారిచేత ప్రకటింపజేసి వ్యవసాయ కూలీలయొక్క యిబ్బందులను అతి త్వరలో తొలగించవలసినదిగా విన్నవించుచూ యీ సంఘములో ప్రతి వ్యవసాయకూలీలందరు కలసి పనిచేసి యీ సంఘముయొక్క అభివృద్ధికి తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేస్తూయున్నాను.

ఉపాధ్యక్షులు 1. శ్రీ యల్. సుబ్రహ్మణ్యం, 2. శ్రీ యం. జగన్మోహనరావు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. పాండురంగారావు.

సహాయ కార్యదర్శి శ్రీ వి. శ్యామసుందరరావు-కృష్ణా జిల్లా.

కోశాధికారి శ్రీ యమ్. వెంకటేశ్వరరావు.

మరొక పదిమంది సభ్యులను ఎన్నుకొన్నారు.

పై కమిటీ వారికి మరొక ఉపాధ్యక్షుని తెలంగాణానుండి తీసుకొనుటకును ఒక సహాయ కార్యదర్శిని రాయలసీమనుండియు, మరియొక సహాయ కార్యదర్శిని తెలంగాణానుండి తీసుకొనుటకును మరికొంతమందిని జిల్లా ప్రతినిధులను తీసుకొనుటకు యీ సభవారు పై కార్యవర్గమునకు అధికారమిస్తూ తీర్మానించడమైనది. (ఒ.వి.)

ఏడుసంవత్సరాలలో మూడు మూత్రపు శాలలు

మహబూబునగరం మున్సిపాల్టీ పట్టణాభివృద్ధి కార్యక్రమాల సమీక్ష

మహబూబునగరం, మార్చి 6

పన్నెండుతాలూకాలకు జిల్లా కేంద్రమగు మహబూబునగర పట్టణములోనున్న మున్సిపాల్టీ వ్యవహారాలలో రాజకీయ మతశక్తులు ప్రబలమై పట్టణాభివృద్ధికి తగిన ప్రణాళిక ను ఇంతవరకు సిద్ధపరచలేదని తెలిసినది. ఈ మున్సిపాల్టీ ఏర్పడి ఏడు సంవత్సరములు కావచ్చినది. ఈ ఏడు సంవత్సరాలలో ముగ్గురువ్యక్తులు అధ్యక్షులుగా దూరినారు. ప్రస్తుతమున్న అధ్యక్షులవారు ఉర్దూ మాతృభాష గలవారగుటచే తనకుతగిన పరివారమును సమకూర్చుకొన్నందున మున్సిపాల్టీలోని ప్రజాసమస్యలు మతపాతిక దృక్పథముతో నిర్వహింప బడుచున్నవని తెలిసినది. ఇంతవరకు మున్సిపాల్టీవారు పట్టణాభివృద్ధికి గావించిన కార్యక్రమాలలో మూడుమూత్రపు శాలలు మున్సిపల్ భవనము ముందుగల మైదానమునుచుట్టు కొంతవరకు గజముఎత్తు గోడ చిన్నతోట మాత్రము ప్రజలకు కనబడుచున్నది. ప్రస్తుతము పట్టణ పరిస్థితి ప్రజల అనారోగ్యానికి కారణభూతమగుచున్నది. పట్టణము లోని రోడ్లు దుమ్ముతోని సర్వఅసహ్యముగా నున్నవి. మున్సిపాల్టీఏర్పడిన కొత్తలో రెండుసంవత్సరముల తర్వాత ముఖ్య వీధులలోని రోడ్లను కొంతవరకు డాంబరు వేసియుండిరి. కాని కారణము లేకుండా ప్రస్తుతము డాంబర్ రోడ్లను మొరమురోడ్లగా మార్చినందున అప్పుడప్పుడు వాయుదేవుడు ప్రజలపైన దుమ్మెత్తి పోయుచున్నాడు. కొన్ని వీధులలో మురుగుకాల్వలుపరిశుభ్రము లేనందున వాసనవల్ల దోమల సంఘాలు ఏర్పడి ప్రజలను బాధించుచున్నవి. పాలుత్తుఅధికార్లు కళ్ళు మూసుకొని కూర్చొని జీతాలు తింటూ ఉన్నారు. మూతనంగా నిర్మింపబడిన బస్సు స్టాండ్ సమీపములో తడికలతో కట్టిన హోటళ్ళసంఖ్య రోజురోజుకు పెరుగుచున్నది. ఈ హోటళ్ళలో తినుబండారములపైన దుమ్ముతోనిండి దుమ్ము వాసన కొడుతూ ఉంటాయి. ఈలాటి హోటళ్ళకు మున్సిపాల్టీవారు అనుమతి ఇవ్వటమువలన ప్రజల ఆరోగ్యము చెడిపోవుచున్నది. పట్టణ మధ్యలోగల వ్యాపారకేంద్రమగు గంజ్‌ను గూర్చి ఆలోచించువారులేరు. ఈగంజులో పరిసర గ్రామాల నుండి వచ్చిన బండ్లు సాహసకార్లు గింజల సంచులు క్రిక్కిరిసియుండుటవల్ల పట్టణ ప్రజల రాకపోకల అవరోధములకలుగుచున్నది. ఈ గంజలోనుండేసహజముగా ప్రయాణీకులు సాధారణ ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిదినము కష్టపడుతూ తమ రాకపోకలనుసాగించుచున్నారు. కలెక్టరులాంటి పెద్దఉద్యోగులుగల ఈ పట్టణములోని మున్సిపాల్టీస్థితి ఈ విధముగానున్న సాధారణ మున్సిపాల్టీల స్థితి చెప్పలేము. ఈ పట్టణములోని సినిమాహాళ్ళనుగూర్చి మున్సిపాల్టీ వారు తొందరలోశ్రద్ధవహించవలెను; ప్రేక్షకులకు తగిన సౌకర్యములు లేక బీడీలవాసనకు దుమ్మువాసనకు అవస్థపడుతూ ఆటలను చూచుచున్నారు. సినిమాఆక్టు ప్రకారము ఈ హాళ్ళలో మార్పురావలసి యున్నది. లేనిపక్షాన ప్రజల ఆనందమునకు ఇబ్బందులు అనారోగ్యవంతులగుటకు వీలున్నది. ప్రజాహిత దృక్పథముగల మున్సిపాల్టీ సభ్యులు పట్టణప్రజల ఆరోగ్యమును గమనించి తమ కారంప్రణాళికను సిద్ధపరచుకొనవలసిన బాధ్యత వారిపై కలదు.

ప్రదేశ్ యువజన సమాఖ్య

గుంటూరు, మార్చి 6

మే నెలఆఖరులోగా లక్ష సభ్యత్వం చేర్పించడం పూర్తిచేయాలని ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యవర్గం నిర్ణయించింది. ఈసభ్యత్వంచేర్పించే కార్యక్రమం యువజన కార్యకలాపాలతో సమ్మిళితంజేసి నడుపబడుతుంది. మే నెల ఆఖరులోగా గ్రామ మహానభలు జరపడం, గ్రామ కమిటీల నిర్మాణం చేయడంకూడా పూర్తిచేయబడుతుంది అనందర్భంలో గ్రామాలలో ఆటల పోటీలు, వైజ్ఞానికప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతవి.

లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం

కర్నూలు, మార్చి 6

శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు మార్చి 9 నుండి 13 వరకు 5రోజులపాటు అహోబిల క్షేత్రములో జరుగును. 9 న బుధవారం ఎగువ అహోబిలంలోను, 10 న గురువారము దిగువ అహోబిలంలోనూ కల్యాణములు జరుగును. మిగతా రోజులు గరుడసేవతో తిరుగాల ముగింపు జరుగును.

స్వామి వివేకానంద విద్యాసమితి ఉన్నత పాఠశాల

మూడవ వార్షికోత్సవ వివరాలు

హైద్రాబాద్, మార్చి 6

నల్లకుంట యస్.వి.ఇ.యస్. ఉన్నత పాఠశాల మూడవ వార్షికోత్సవము జరుపబడెను. శ్రీనూక

నేను-నాకథలు

శ్రీ జి. సురమౌళి

ఏది చెపితే బాగుంటుందో, ఏది చెపితే బాగుండదో నాకు తెలియదు. నేనెప్పుడైనా ఏదన్నా చెప్పేటప్పుడు నేను చెప్పదలచుకున్నది చెప్పేయటమే కాని-ఆ చెప్పింది వినేవాడికలాఉంటుందన్న ఆలోచనే లేదు-"సత్యం భూయాత్ ప్రియం భూయాత్-నభూయాత్ సత్యమ ప్రియం" అన్న సూక్తికి పూర్తిగా విరుద్ధంగా నడుచుకుంటున్నాను. దాని వల్ల వచ్చే ఇబ్బందులు, ఎదుటివాళ్ళు సర్వ సాధారణంగా నేనంటే ఇష్టపడకుండా ఉండటం. ఇలాంటివి ఎన్నో జరుగుతుంటాయి.

నేను మొట్టమొదటిసారి రాసిన కథ-దాన్ని కథ అనాలో సెక్రెట్ అనాలో ఆనాటికి నాకింకా తెలియదు-దాని పేరు "నిరుద్యోగం", కథ మామూలుదే. ఓ యువకుడెవరో హైదరాబాదునగరానికి ఉద్యోగంకోసం రావటం, ఆత్మహత్య చేసుకుని చనిపోవటం-ఎక్కడా ఉద్యోగం దొరక్క--దానిపైన రచయిత ఈ లోకంమీద, ఈ సమాజ నియమాలమీదా ఒక ఉపన్యాసం దంచి, ఆ అభాగ్యుని ఆత్మ శాంతికోసం ప్రార్థన చేయటం. ధోరణిలో ఉన్నదది. చుట్టు ప్రక్కల గ్రామాలలో అయితేనేం, మావూళ్ళోనే అయితేనేం అనేకమైన ఘోరాలు జరుగుతుండేవి. అలా జరుగుతున్న వాటినే పేర్లు మార్చి, కొంచెం తల్లకిందులుచేసి, జరిగిన కథల్ని జరిగినట్టుగా వ్రాసి "కాకతీయ"కు పంపుతుండేవాణ్ణి. వారు దాన్ని ప్రచురించకొంటూండేవారు-అవసరమైన మార్పులు చేస్తూనే.

"రక్తపూజ" అనేది తెలంగాణా గ్రామ్యంలో రాసిన తొలి కథ. దాంతర్వాత "అంగడుపొద్దు" అనే కథానికను వ్రాశాను. తెలంగాణా గ్రామ్యంలో నేను రాసిన కథలకు మంచి రిస్పాన్స్ వచ్చింది.

కాని క్రమంగా తెలంగాణా గ్రామ్యంలో కథానికలు వ్రాయటం మీద ఉత్సాహం తగ్గజారంభించింది. అది ఎవరైనా చదువగా వినటానికి బాగుంటుంది గాని చదవటానికి బాగుండదనే అభిప్రాయం దృఢపడజారంభించింది. పాఠకులను శ్రమపెట్టడానికి సాహిత్య సృష్టి చేయవలసిన అవసరంలేదు అనుకోవటం ప్రారంభించాను.

ఒక రచనలో సాహిత్య విలువల్ని కొలవడానికి దాన్ని ఎలా రాశారని ప్రశ్న? ఏం రాశారన్నది ప్రశ్నా? ఈ సమస్యమీద ఆలోచించాను. ఏం రాశాయి? అనేది ప్రాథమిక ప్రశ్న కాదనే నిర్ణయానికి వచ్చాను. "ఏం" అనేదానికి క్రొత్తగా ఇచ్చే సమాధానమేమున్నది కనుక? ఏ విషయం-రాయబడకుండా మిగిలిఉన్నది కనుక? జీవితపు ఏ అంశం, స్పృశించబడకుండా ఉచ్ఛిష్టం కాకుండా మిగిలి ఉన్నది కనుక?-అందుకుని-విషయాలు పాతవే కావచ్చు; స్పృశించిన జీవితపు అంశం ఉచ్ఛిష్టమే కావచ్చు-దాన్ని ఎలా రాశావు అన్నది ప్రశ్న. ఇంతకుముందే వ్రాయబడిందానికన్నా మంచిగా వ్రాశావా అనేది.....

ఇంతవరకు బాగానే ఉన్నది కాని "ఎలా రాశావు?" అన్న ప్రశ్న కేవలం శాబ్దిక స్వరూపానికి సంబంధించినదేనా లేక స్వభావానికి కూడా అది వర్తిస్తుందా? తెలంగాణా గ్రామ్యంలోమహాభారతాన్నో రామాయణాన్నో నేను తిరిగి రాస్తే, అందులో సాహిత్య విలువలు ఏపాటి ఉంటయి? ఎలా రాశావు అన్న ప్రశ్న స్వభావానికి కూడా సంబంధించింది. వస్తువుకుకూడాసంబంధించిందే. "ఏమి" అన్న ప్రశ్న కేవలం ఆ రచన ప్రతిపాదించు నీతికి సంబంధించినది మాత్రమే. అది వస్తువుకు సంబంధించిందికాదు-అందుకని, కథానికకు టెక్నిక్ అలంకార ప్రాయమైంది మనిషికి దుస్తుల్లాగ. కాని టెక్నిక్కే సర్వస్వమై, ఐరాట స్వరూపముదాల్చి, దాని అంతరంగాన్ని, కథలో చెప్పిన విషయాన్ని, అది ప్రతిపాదించు నీతిని కబళించటం ప్రారంభించ కూడదు.

నాకు సాహిత్యం లక్ష్యంకాదు; సాధనం. లక్ష్యం వేరే ఉన్నది; మానవ జీవితం. హిందూ మత తత్త్వానికి మానవ జీవితం కూడా ఒక సాధనమే; కాని నాకు కాదు. నేను మానవ జీవితం మరేదో లక్ష్యానికి సాధనం అనే విషయంలో నమ్మకం లేనివాణ్ణి.

"జీవునివేదన"ను సాహిత్యం వ్యక్తీకరించాలి అనే విశ్వనాథ సత్యనారాయణగారి దృష్టితో అంతవరకు నాకూ ఏకాభిప్రాయం ఉన్నది. అయితే ఆ "జీవుని వేదన" ఏమిటి అనే విషయంలో నా అభిప్రాయాలు నావే. మానవుడు జన్మించగానే, పరిమితుడు లేక సమితుడు అవుతున్నాడు. "జన్మ" జన్మించేవారి ఇష్టం ప్రకారం జరుగదుగదా! అంతకు ముందా జీవునికి "చిత్తమే" లేదాయె. కాని జన్మించిన క్షణంనుంచీ ఆతడు స్వేచ్ఛకోసం తాపత్రయ పడుతూనే ఉంటాడు. మానవుడు జన్మతః స్వేచ్ఛా ప్రియుడు. ఆ స్వేచ్ఛను పొందటానికి ఆతడుచేసే ప్రయత్నం, దానికోసం పడే వేదన, ఆ వేదనలోనుంచి ఆతడు పొందే జ్ఞానం (లేక వేదం)-ఇదీ జీవుని వేదన అని నేను అభిప్రాయపడుతున్నాను.

జ్ఞానం కాని, ధర్మం కాని పరమములు కావని నాఅభిప్రాయం. ఒక పరమ జ్ఞానం, ఒక పరమ ధర్మం ఉండటానికి వీలున్నదనే విశ్వాసం నాకు లేదు. నాది డాగ్మాటిక్ కాదు; ప్రాగ్మాటిక్ దృష్టి.

ఈ ప్రపంచంలో జరుగుతున్న అనేక సంఘటనలకు వెనుక ఏదో ఒక పరమ లక్ష్యం ఉన్నదనిగాని, ఈ "సృష్టి" అనేది ఆ పరమ లక్ష్య సాధనకు ఏర్పడ్డ సాధనమని, అలాంటి పరమ లక్ష్యాంగల పరిపూర్ణ జ్ఞాన స్వరూపం అయినట్టి "బ్రహ్మే" "యానివర్గల్ మైండు" లేక "విశ్వాత్మే" ఒకటి ఉండి తన లక్ష్య సిద్ధికి సాధనంగా మన జీవితాలను ఉపయోగించుకుంటున్నదనీ నాకు విశ్వాసంలేదు. నాకీ జీవితమే లక్ష్యం. ప్రపంచంలో జరిగే ప్రతి సంఘటనా నేనే కనీ స్వతంత్రంగా జరుగుతున్నదే. మానవులు ఎవరిచ్చ వచ్చినట్లు వారు, వారి వారి అవకాశాలనుబట్టి, వారి వారి పరిసరాలు అనుమతించిమేరకు చర్చిస్తున్నారని నా అభిప్రాయం. ఈ పరిసరాల అనుమతిగాని, ఈ అవకాశాల విస్తృతి లేక పరిమితిగాని, మానవుని చిత్తానికి భిన్నంగానో, అతీతంగానో నిర్ణయించబడినవి కావని, మానవుని అనుమతి లేకుండా ఏదీ జరుగదని నావిశ్వాసం. ఈ అనుమతి ఒక్కొక్కప్పుడు అయిష్టంగానే, మానవుడిస్తాడు. దీనికి కారణం మానవ సమాజంలో ఉన్న విషమతి, అసమత మొదలైనవి. వీనిని సచిస్తుడైన మానవుడు తొలగించుకోవచ్చు. మానవుని సంకల్ప శక్తిమీద నాకు అచంచలమైన విశ్వాసం ఉన్నది.

ఇలాంటి తాత్త్విక సత్యాల్ని-నేను విశ్వసిస్తున్న జీవిత సత్యాల్ని వ్యక్తీకరించడానికి నేను భాషను వాడుకుంటాను. ఒక భావాన్ని చెప్పడానికి ఏసాహిత్య ప్రక్రియ అనువుగా ఉంటే దాన్ని వాడుకుంటాను. కనుక భాషసాధనం; సాహిత్యంసాధనం. ఒక భావాన్ని వ్యాసంలో తేలిగ్గా చెప్పగలిగితే వ్యాసంలో కథలో చెప్పగలిగితే కథలోచెపుతానుకాని, కథలు రాయడం కోసమని భావనచేయ్యను. అంతేకాదు; విషయానికనువుగా కథ దానంతటదేరూపుదిద్దుకుంటుంది.

ప్రచార సాహిత్యం చెడ్డదనే అభిప్రాయానికి నేను సంపూర్ణంగా వ్యతిరేకిని. మనకు పారిశ్రామికయుగ నాగరకత వచ్చింతర్వాత "ప్రచారం"అన్న పదానికి అర్థమే మారింది. పై వాక్యంలోనేను "ప్రచారసాహిత్యం" అన్నపుడు ప్రచారం అనే పదానికి పారిశ్రామిక యుగ నాగరకతలో ఉన్న "ప్రచారం" కాదు, పబ్లిసిటీ లిటరేచర్ కాదు నేననేది - ప్రీచింగ్ లిటరేచర్ అని. అదిలేకుండా సాహిత్యం కేవలం నిస్సారమని నా అభిప్రాయం. ఆకలితో అలమటిస్తుంటే విద్యుత్కాంతిసగళాలా చేసినట్టుంటుంది. "ప్రీచింగ్" లేని సాహిత్యసృష్టి. రామాయణ మహాభారతాలుకూడా "ప్రీచింగు" చేసినవే.

ఇటీవల ఈ విషయంలో కొన్ని విపరీత ధోరణులు కానవస్తున్నాయి. కొన్ని రచనలు అందులో ఎటువంటి ప్రచారంఉన్నా ప్రచార సాహిత్యం క్రిందికి రావటంలేదు. కొన్ని ఊరికనే ప్రచారసాహిత్యం క్రింద జమకట్టబడుతున్నాయి. ఉదాహరణకు, ఒక కుప్రజాస్వామ్యము, దాని తత్త్వమును ప్రతిపాదించే ఒకానొక ఉగాత్తమైన రచనచేశాడనుకోండి. లేక సంప్రదాయాలు వానితత్త్వము-వాటి అశాశ్వతత్త్వాన్నీ ప్రతిపాదించాడనుకోండి. దాన్ని ప్రచారసాహిత్యం అని త్రోసివేస్తున్నారు. ఒకదేవదాసి-గిరిక అనుకుందాం. భక్తిపారవశ్యాన్ని నిరూపించడానికిమరొకరచనచేశాడనుకోండి హిందూ మతావేశంవున్నవాడికి తప్ప ఆ రచన మరెవ్వరినీ కదిలించదు. అయినా అదిప్రచారసాహిత్యంపేరున త్రోసిపుచ్చబడటంలేదు. ఈ విషయంలో విపరీతమైన మత పక్షపాతం వహించబడుతోందని నాఉద్దేశం. ఇంతేకాదు. మనదేశంలో చాలా విషయాలు మతపక్షపాతంతో జరుగుతున్నాయి. తెల్లవాగగానే నేడి యోటయ్యాన్ చెయ్యండి. మరొక విషయం ఆస్తిక జీవిత విధానం, నాస్తిక జీవిత విధానం, ఆధ్యాత్మికత, భౌతికత, మార్క్సిజం, గాంధేయ జీవితవిధానం, సోషలిస్టు జీవిత విధానం కమ్యూనిజం-ఇలాంటివన్నీ జీవితవిధానాలు-"సన్ లైట్ సబ్బు"ను వాడండు అనే ప్రచారానికీ ఈ జీవితవిధానాలను ప్రతిపాదించే ప్రచారసాహిత్యానికీ తేడా ఉన్నది. ఇంగువలో తనకు నచ్చినదే జీవిత విధానాలని, మిగతావి కావని త్రోసిపుచ్చడం పక్షపాతబుద్ధికి నిదర్శనం. ఆయా జీవిత విధానాల ప్రతిపాదన చస్తునంతమాత్రాన "ఆకలి" తృప్తికాదు కదా! నేను చెప్పదలచుకున్నది. అలాగే అవి ప్రతిపాదించ బడినంతమాత్రాన్నే ఆ రచనలను సాహిత్యవిలువ కలుగుతుందనికూడా అనుకోకూడదు. ఎలా రాశావు? అన్నదే ప్రశ్న ఉండనే ఉన్నది.

శాశ్వతత్త్వంగురించి నాకున్నవి విపరీతమైన అభిప్రాయాలున్నాయి. రచనంటే శాశ్వతంగా నాలుగుకాలాల పాటు నిలచేది అంటారు చాలామంది. కొన్ని శాశ్వత సత్యాలుంటాయి. వాటిని ప్రతిపాదించేరచన శాశ్వతమౌతుందని ఒక అభిప్రాయం. శాశ్వత సత్యాలు ఉండవనే నా అభిప్రాయం. శాశ్వత సత్యాలుగా చలామణి అవుతున్నవి సత్యగ్రములుకావు. ఉదాహరణకు "పరోపకారం పుణ్యాయ పాపాయ పరపీడనం" అనే సూక్తి ఉంది. ఈ సూక్తి మూలంగా దేశకాలాలకు అతీతంగా శాశ్వతంగా ఉండే ధర్మసూత్రంలాగే కనుపిస్తుంది. వివరాల పరిశీలనలోకి ఆ సూక్తి పోగు. పోతే శాశ్వతత్త్వం దెబ్బతింటుంది. పైనుగా కన్పిని విపరీతమనోవేదనానికి ఎదురవుతుంది. అనేదాన్ని పరిశీలించి నిర్ణయించుకొంటాం. మన బంధువులు భార్యాపిల్లలు స్నేహితులు ఆప్తులు కుటుంబీకులా కాదా? కాదంటే వీరి పీడనం పాపం కాదు. ఔనంటే నెపోటిజం బంధుపక్షపాతం పుణ్యమే అవుతుంది. ఇటువంటి శాశ్వత సత్యాల్ని వివరాలలోకి లాగకూడదు. అల్లాగే మానవ జీవితంలోఅనేకమైన శాశ్వత తత్త్వాలుగా భాసించేవి ఉన్నాయి. వాటి వివరాల జోలికి పోకుండా ఆయా తత్త్వాలను ఆధారంగా చేసుకొని ఏదేని ఒక విషయాన్ని ప్రతిపాదించే రచన శాశ్వతంగానే ఉంటుందని నా అభిప్రాయం. ఏ రచనా ప్రతిపాదించే విషయాన్ని బట్టిగాక, ఏఏ తత్త్వాలను ఆధారంగా చేసుకొని ఆవిషయ ప్రతిపాదన జరిగిందో ఆతత్త్వాల్ని బట్టి శాశ్వతత్వం పొందాలనేది నా ఆకాంక్ష. ఈ రెండురకాలా ఏదో ఒక రకంగా శాశ్వతత్వాన్ని పొందనవచ్చు - కాని రెండోపద్ధతే మంచిది. మొదటిపద్ధతికి రచన యొక్క వైశిష్ట్యం కన్న మానవ సమాజంలోనిబలహీనతఆధారం. రెండవ దానికి అదికాదు.

సజీవత్వాన్నీ, శాశ్వతత్వాన్నీ సమన్వయం చేసుకోవడమనేది ఒక పెద్ద సమస్య. చాలామంది రచయితలు వస్తువునుబట్టి శాశ్వతత్వం ఉంటుందనుకునేవారు. శాశ్వతత్వంకోసం ఆరాటపడి జీవంలేని రచనలని సృష్టిస్తారు. అవి రత్నాలుఅవుతే కావచ్చుకాని పుష్పాలు కావేవు. రత్నాలకు జీవంలేదని చెప్పక్కర్లేదనుకుంటాను. శాశ్వతత్త్వం మాత్రమే ఒక రచనయొక్క గొప్పతనానికి నిదర్శనం కావటాన్ని కూడా నేను ఒప్పుకోను. ఆరకంగా అయితే నిర్జీవాలు జడాలుఅయినవన్నీ శాశ్వతాలే. కవిత్వంలో జీవం సంగతే పట్టించుకోకుండా కొంతవరకు నెట్టుకు రావచ్చునేమో కాని కథానికల్లో అది సాధ్యంకాదు. జీవితంలోనుంచి తీసుకున్న వస్తువుకథలు. అందులో వచ్చే పాత్రలు మామూలు సమాజంలో బ్రతుకుతున్న సజీవులు కావాలి. వారి ప్రవర్తన సర్వసామాన్యంగా స్వేచ్ఛగా యుతంగా ఉండాలి. ఇంతచేసినతరువాత మనం సాధించవలసిన్న జీవితతత్త్వాన్ని ప్రతిపాదించాలి. కవిత్వానికంటే మహారాజుగా ఏవస్తువునన్నా తీసుకోవచ్చు. పాత్రలగొడవేవుండదు. వున్నా వాస్తవికానక్కర అంతకన్నా లేదు. అలాంటివైన కవులు తేలి పోవచ్చు. కాని కథానికా రచయితలు భూమ్మీద కాలు మోపి మసీనడవవలసిఉంటుంది.

నేను రాసినవి నాలాంకోద్గికథలు అనిచెప్పానుకదా; అందులో ఈమధ్య రాసిన రెండుమూడింటి గురించి కొంతమందిమిత్రులు-వీనిని నవలలుగా విస్తృతీకరించవచ్చు. అని సలహా చెప్పారు. విస్తృతమైన కథలు నేనింతవరకురాయలేదు. నేను రాసినవన్నీ చిన్న చిన్న కథానికలు. కథానికల్ని విస్తృతీకరించి నవలలుగా రాయ్యాల నేదృష్టి నాకులేదు. పైగా నవల్లో చెప్పగలిగినంత కథానికలోనే చెప్పగలిగినందుకు నన్ను నేనభినందించు కుంటున్నాను. రచయితేదో పాఠకుడికి చెప్పదలచుకుంటాడు. ఆచెప్పదలచుకున్న దాన్ని, కొంచెం అందంగా సంస్కారయుతంగా హృద్యంగా చెప్పటమే సాహిత్య సృష్టి. అలాంటి సాహిత్య సృష్టిలో సూక్ష్మంలోనే మోక్షంవలె కొద్ది పేజీల్లో కొంచెం మాటల్లో విశాలమైన భావాన్ని చెప్పగలిగినప్పుడు ఆదారినేఅనుసరించటం మంచిదని నా అభిమతం. అందుకని కథానికను విస్తృతీకరించినవలచేయడం నవలను కుంచించికథానికచేయడం అన్నప్రశ్నేలేదు. పైగా కథానికకూ నవలకూ ఉన్న భేదం విస్తృత పరచడమూ-కుంచించడమూ కానే కాదు. ఇట్టి భేదం ఏదైనా ఉన్నట్టు అగుపిస్తుంటే అది కేవలం స్వరూపానికి సంబంధించింది మాత్రమే. ఈ రెండు సాహిత్య ప్రక్రియలకూ ఉన్న తేడా వాస్తవానికి స్వాభావికమైనది.

(కథానికేతనం సౌజన్యంతో)

....

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

1960 మార్చి 8 మంగళవారం

ఉ॥ * 6-30 సుప్రభాత్ (ఎ-8), 6-40 భక్తిరంజని, 7-00 తె.వా., 7-15 విజయవాడ వలె, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం.వా., 8-15 హిం-వా., 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

11-00 ఉన్నత పాఠశాలలకు, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ * 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మీరాపన్సే: హిందూస్థానీ గాత్ర సంగీతం, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె.వా. 2-00 అంధ్రోనీ మాట్యూస్: వయొలిన్, 2-10 ఉ.వా., 2-20 పాఠశాలలకు(ఉర్దూ), 2-50వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ * 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15కన్నడ శ్రోతలకు, 7-00తె.వా, 7-15మరాఠీ శ్రోతలకు, 7-30 సాహిత్యనందిని, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 వ్రసంగము (ఉర్దూ) 8-00 శ్రోతలు కోరిన పాటలు (తె), 8-30 ముత్తులక్ష్మి మహాదేవన్, 9-00 అం.వా., 9-15 ఉ.వా., 9-30 విజయవాడ వలె, 10-00మీరాపన్సే:హిందూస్థానీ గాత్ర సంగీతం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

428.02 మి (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

80.86 మీ (9720 కిలోసై)

11-00 హైద్రాబాదు ఎ వలె, 11-30 ప్రసారసమాప్తి.

మ॥* 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 ముత్తులక్ష్మి మహాదేవన్, 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మి (4988 కిలోసై)

సా॥* 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వీణ: నిలయ విద్వాంసుడు, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 శాస్త్రీయ సంగీతము (తె), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1మి (840 కిలోసై)

ఉ॥ * 6-30 సుభోదయం, 6-35 వాద్యసంగీతం, 6-40భక్తిరంజని 7-00 తె-వా, 7-15 మాడభూషి రామలక్ష్మి రంగనాథన్:వీణ, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

11-00 ఉన్నత పాఠశాలలకు 11-30 ప్రసార సమాప్తి.

మ॥ * 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటము, 1-30 జంధ్యాల సత్యనారాయణమూర్తి, 1-50 తె వా 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే), 7-45 జి.ఎస్. బాలసుబ్రహ్మణ్యం (వి), 8-00మాడభూషి రామలక్ష్మి రంగనాథన్: వీణ, 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు, 9-00 అం.వా, 9-15 తిల్లానా:ఎమ్.వి.రమణమూర్తి, 9-30 ఎఐఆర్ వాద్యబృందం, 10-00 జంధ్యాల సత్యనారాయణమూర్తి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమెరికాలో స్వామీ వివేకానంద ప్రభావం

జాన్ బి. రీడ్

ఇటీవలనే భారతదేశంలోనూ అమెరికాలోనూ స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాలు అనేక మంది ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. ఈ మహనీయునికి తల్లిదండ్రులు పెట్టిన పేరు నరేంద్రనాథ్ దత్త.

ఈ మహాత్ముడు తన విశ్వప్రేమ, మానవ సేవా ప్రబోధాలను ప్రపంచంలో తొలుదొల్త అమెరికానుంచే ప్రారంభించినాడు గావున అమెరికన్లు ఈయన యెడల అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించటం అన్ని విధాల తగియున్నది.

అమెరికన్ మహా నగరాలలోని వేదాంత కేంద్రాలు ఈయన కీర్తి ప్రతిష్ఠలకు ప్రబల తార్కాణంగా విలసిల్లుతున్నవి. హాలీవుడ్ లో వేదాంత సమాజం ప్రధాన కార్యాలయంలో దివ్య జ్యోతిలా వెలుగొందే ఈయన కాంస్య విగ్రహం ప్రధాన స్థానాన్ని అలంకరిస్తున్నది.

వివేకానందునికీ, అమెరికాకు మధ్య గల ప్రగాఢ బంధాలు అవగాహన చేసుకోవాలంటే గత చరిత్రవైపు దృష్టి మళ్ళించాలి: వేదాంత ఉద్యమం అంతర్జాతీయంగా ప్రజ్వరిల్లటానికి కారణ భూతుడైన శ్రీ రామకృష్ణ 1886 లో దివ్య సమాధి పొందారు. ఆయన శిష్యుడు నరేంద్రనాథ్ దత్త (వివేకానందుడు) భారతదేశం నలుమూలలా తాత్త్విక సమస్యల పరిష్కరించే ధ్యేయంతో పర్యటించాడు. తన యాత్రానుభవాల ఫలితాలను గురించి ఆయన కన్యాకుమారి అగ్రంలో సూచీస్థంగా యోచింపసాగాడు.

ప్రపంచ కొలంబియన్ ప్రదర్శనతోపాటు పార్లమెంటు ఆఫ్ రెలిజియన్స్ (మతసభ) షికాగో నగరంలో జరగబోతున్నదని 1892-చివరి పార్శ్వంతంలో స్వామీ వివేకానందుని తొలిసారి తెలుసుకొన్నాడు.

మానవుని భౌతికాభ్యుదయాన్ని తెలిపేటంగుకు ఆ ప్రదర్శన ఏర్పాటు చేయబడగా, ప్రపంచంలో తత్వమీమాంసలో నిమగ్నులైన మహామహులనందరినీ ఒకచోట సమకూర్చాలనే ధ్యేయంతో ఆ మత సభ ఏర్పాటు చేయబడింది.

భారత అవసరాలను గురించి తాను కంటున్న కలలకు ఆ సభ్య ఆశయాలు కూడా ఏంతో సన్నిహితంగానూ, నిర్దిష్టంగానూ ఉండడంచేత వివేకానందుడు తన సహచరులవద్ద డబ్బు పోగుచేసుకొని 1893 మే 31 వ తేదీని అమెరికాకు ప్రయాణమైనాడు.

10,000 మైళ్ళ దూరం నెమ్మదిగా నడిచే నౌకలో ముక్కూ మొగం ఎరగని ఆ కొత్త గడ్డకు అలా పయనించటం ఎంత సాహస కృత్యమో బహువేగ ప్రయాణ సౌకర్యాలు గల ఈనాడు మనకు బాగ అర్థమవుతుంది.

కోట్లాది భారతీయులను పునరుజ్జీవ మొనరించటానికి తన ప్రణాళికలకు అమెరికాలో సహాయం చేకూర్చుకొనాలనీ, వేదాంత తత్వ విలువలను పాశ్చాత్యులకు బోధించాలనీ ఆయన అమెరికాకు బయలుదేరాడు.

షికాగో నగరంలో అడుగుపెట్టేసరికి తాను పార్లమెంటు జరగవలసిన తేదీకంటే చాల ముందుగానే వచ్చినట్లు, దానిలో పాల్గొనటానికు తగిన అర్హతా పత్రాలు తనకు లేనట్లు; చాలినంత డబ్బు తన దగ్గర లేనట్లు వివేకానందుడు గ్రహించాడు.

ఈ దేశంలో ధనం, పదవి, భేషజాలకంటే విజ్ఞానానికే ఎక్కువ విలువ కలదన్న అకుంఠిత విశ్వాసంతో ఆయన బాస్టన్ నగరానికి పయనమయ్యాడు.

దైవ కృప చేత బాస్టన్ లో విజ్ఞానవంతురాలు మిస్ కేట్ శాన్ బర్న్ తో ఆయనకు పరిచయమయింది. ఆమె వివేకానందుని హార్వర్డు యూనివర్సిటీ ప్రొఫెసర్ జాన్ హెన్రీ రైట్‌కు పరిచయం చేసింది. ఆమె స్నేహితులందరకూ ఆయన పరిచితుడయాడు. ఆ భారతీయుని స్ఫురద్రూపం, చిత్త శుద్ధి, సిద్ధాంతాలు చూచి వారెంతో మెచ్చుకొని, బాస్టన్ లో జరిగే రెలిజియన్స్ పార్లమెంటు (మత సభ)లో పాల్గొనేటందుకు కావలసిన అర్హతలను ఆయనకు సమకూర్చి పెట్టారు.

ఆ సభలో ఆయన అపార విజ్ఞానం, ప్రబోధనా నైపుణ్యం, వాగ్ధాటి చూచి ఇతర సభ్యులంతా ఆశ్చర్యపడి ఆయనను పురుషోత్తముడని శ్లాఘించారు. సభ ముగిసిన అ త ర్వాత స్వామీ వివేకానంద అమెరికాలో రెండేళ్లు గడిపి, నలు మూలలా పర్యటించి, వేలాది ప్రజలకు ప్రేమ సందేశాన్ని, భారత ఇతిహాసాన్ని కరతలామలకం చేశాడు.

తన తత్త్వమేమిటో అధిక సంఖ్యాకులకు తెలియని ఆ దేశంలో ఆయన అంత ప్రసిద్ధ పురుషుడెట్లా అయినాడు.

కొంతవరకు ఆయన మహత్తర రూపు రేఖా విలాసాలు, ఆయనలో గల ప్రేరణా శక్తి కారణం. అమెరికాలో వాస్తవికంగా గల ఆరాధనా స్వాతంత్ర్యం, తాత్విక జిజ్ఞాసలో అమెరికన్లకు గల ప్రగాఢాసక్తి అయిన ఆయన సందేశాలకు జోహార్లు అర్పింపజేసినవి. ఆధ్యాత్మిక లక్ష్య సిద్ధికీ, భౌతిక సంపత్తుకూ విరోధ భావమేర్పడవలసిన అగత్యంలేదు.

అమెరికాలో వివేకానందుని పర్యటనలో కొన్ని కష్టాలు కూడా రాకపోలేదు. ఆ విషయాలనూ, ఆయన విజయాలనూ సమగ్రంగా అర్థంచేసుకోవాలంటే మేరీ లూసీ బర్క్ రచించిన ("స్వామీ వివేకానంద ఇన్ అమెరికా") (కలకత్తా, అద్వైత ఆశ్రమమ్, 1958) అనే పుస్తకం చదవండి.

భారతీయ సమస్యలు, తత్త్వంలో అమెరికన్లకు దేశ వ్యాప్తంగా తొలి శ్రద్ధాసక్తులు రేకెత్తించింది ఈ భారత పుత్ర రత్న మేనన్నక తప్పదు.

నేటి రాత్రి నేటి రాత్రి

అమియ చక్రవర్తి అండ్ మార్సుమూవీసు
సమర్పించు:

* అర్ధాంగిని *

తా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, సుభాషోలే, నాజ్, దుర్గాఖోటే, మొప్పెట్ రాజా, శివాజి, ఆగా, గోపీకృష్ణ నృత్యం.
నిర్వహణ, దర్శకత్వం: అజిత్ చక్రవర్తి. సంగీతం: వసంత దేశాయి.

ప్రభాత్ హైద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు.
ఆటల వేళలు: 6-30, 9-30 గం॥
(Trupix) (జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్)

నేడే చూడండి! నేడే చూడండి!

"రఘుకులరాజ్యం వెలసినదోట పాలించబోయినా బిరిదుమాట" ఈ గీతతో నమ్ములకోరిన స్వదేశాభిమానిని పదలుకున్న త్యాగమూర్తి గాథ!
జీవితకాలం జప్తికి వచ్చేగాథ! మరుపురాని సన్నివేశాలు!! కదలించే దృశ్యాలు!!!

శ్రీ సారధి స్టూడియోస్ వారి

* కులదైవం *

(హైద్రాబాద్‌లో ఏ మందిరంలోనూ చిత్రీకరించబడిన చిత్రము)

తారాగణం: అంజలీదేవి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ, చలం, రేలంగి.

దీపక్ మహల్ - హైద్రాబాద్.

సోమవారమునుండి గురువారమువరకు ప్రతిరోజు 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ

శ్రీనివాస పిక్చర్‌ప్యాలెస్ & పిక్చర్‌ప్యాలెస్
వరంగల్. నిజామాబాద్.

(Trupix)

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క సబ్సిడరీ)
ప్రత్యేకచట్టము క్రింద ఇండియాలో నన్ కార్పొరేట్ చేయబడినది
సభ్యుల జవాబుదారి పరిమితమై యున్నది.
బ్యాంక్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు
బ్యాంక్ యొక్క బ్రాంచీ కార్యాలయమును
మహబూబాబాద్ (వరంగల్ జిల్లా ఆంధ్రప్రదేశ్) నందు
7-3-1960 సోమవారమునాడు తెరువబడునని
తెలుపుటకు సంతసించుచున్నారు.
ఈ బ్యాంక్ అన్నివిధములైన
బ్యాంక్ వ్యవహారములు చేయుటకు
ఏర్పాట్లు చేయనైనది.

నేటి రాత్రి నేటి రాత్రి

నేడే చూడండి!

నవతేతన్స్

కాలాబజార్

లిబర్టీ హైద్రాబాద్ రమణ్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్.

వారి

* రాజమకుటం *

తారలు:

ప్యారడైస్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్.
ప్రతిరోజు 8-30 గం॥ ప్రతిరోజు 6-00, 9-30 గం॥
మరియు మోండా మార్కెట్ థియేటర్. సూర్యతేజ- వరంగల్.

(Trupix)

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

మంచిర్యాలలో మార్చి 19, 20 తేదీలలో

హైదరాబాద్, మార్చి 6

ఆదిలాబాదు జిల్లాలోని కాజీపేట బలార్షా రైలుమార్గములో మంచిర్యాల రైలు స్టేషన్ కలదు. ఇచ్చట జనత మరియు ప్యాసింజరుబండ్లు గలవు. నిజామాబాదునుండి నిర్మల్ మార్గముగా హైదరాబాదునుంచి కరీంనగరం కప్పరావుపేటనుండి మంచిర్యాలకు రోడ్డు కలదు. పారిశ్రామిక ప్రాధాన్యతనుకల్గి ఉన్న ఈ మంచిర్యాలలో ఈనెల 19, 20 తేదీలలో పై మహాసభలు జరుగుచాయి. కార్యక్రమ వివరాలు ఇవి:-

19 మార్చి 1960 శనివారం మంచిర్యాల వాస్తవ్యులు ప్రముఖ వర్తకులు శ్రీ మోటూరు భూమయ్య గారు స్వాగతోపన్యాసమొసంగెదరు. హైదరాబాదు వాస్తవ్యులు, వర్తక ప్రముఖులు శ్రీ కల్వ సూర్యనారాయణ శ్రేష్ఠిగారు మహాసభకు అధ్యక్షత వహించెదరు. జగిత్యాల వాస్తవ్యులు, పురప్రముఖులు శ్రీ బట్టు గోపాల్ మల్లేశం బి. ఎ. ఎల్. ఎల్. బి. గారు జాతీయ పతాకోత్సవము జరుపుదురు. ఆసిఫాబాదు వాస్తవ్యులు, వర్తక ప్రముఖులు శ్రీ గుండా విశ్వనాథం శ్రేష్ఠిగారు వాసవి పతాకోత్సవము జరుపుదురు. వైశ్య పురోహితులు: శ్రీ పందిరి వెంకటరత్నం గుప్తగారు శ్రీకన్యకాపరమేశ్వరీపూజ జరుపుదురు. హైద్రాబాదు వాస్తవ్యులు వైశ్య నాయకులు, "వైశ్యరత్న" శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త ఎం. ఎల్. ఏ గారు మహాసభను ప్రారంభించెదరు. బాపట్ల వాస్తవ్యురాలు ఆంధ్రాయూనివర్సిటీ సెనెట్ మెంబరు "ఉభయ భాషాప్రవీణ" శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారి అధ్యక్షతన మహిళా సమ్మేళనము జరుగును. శ్రీమతి గుండా వీరామణిదేవిగారు ఆహ్వానించెదరు. హైద్రాబాదు వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాదులు: శ్రీ కె. బాలస్వామిగుప్త బి. ఎ. ఎల్. ఎల్. బి. గారి అధ్యక్షతన జిల్లా పరిషత్, సమితి, మున్సిపల్, గ్రామపంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు రాజ్యసభ, లోకసభ, శాసనసభ మరియు కౌన్సిల్ సభ్యులు మొదలగువారికి సన్మానములు జరుగును. వరంగల్ వాస్తవ్యులుప్రముఖ న్యాయవాదులు జిల్లా నాయకులు శ్రీ జె లక్ష్మీనారాయణ బి. ఎ. ఎల్. ఎల్. బి. గారు, సభను ప్రారంభించెదరు. శ్రీనివాసులు వాస్తవ్యులు, న్యాయవాదులు, వైశ్య మహాసభ ఉద్యమ ప్రారంభకులు: శ్రీ నాగోజ్ వెంకట కృష్ణారావుగారు ఆహ్వానించెదరు. ఏలూరు వాస్తవ్యులు, వర్తక ప్రముఖులు ప్రముఖ కవులు: శ్రీ బొడ్డు బాపిరాజుగారి, అధ్యక్షతన రచయితలు, కవులు, తమ అమూల్యమైన రచనలు వినిపించి, కవితాగానముచేసి సన్మానము పొందుదురు.

విజయవాడ వాస్తవ్యులు కవిభూషణ "విద్వాన్" శ్రీ గరిశెట్టి సత్యనారాయణ గుప్తగారు, సమ్మేళనమును ప్రారంభించెదరు.

లగిశెట్టిపేట వాస్తవ్యులు న్యాయవాదులు: శ్రీ ఎన్. రాజన్న బి. కాం. ఎల్. ఎల్. బి. గారు ఆహ్వానించెదరు.

మరియు వ్యాపారకారులు, పత్రికాధిపతులు [illegible] చూడవలసినది మరియు [illegible]

వైశ్యసంఘ సారస్వత ప్రదర్శనము, వైశ్యులగురించిమరియువైశ్యులచే వ్రాయబడిన ముద్రిత, అముద్రిత గ్రంథములను మరియు వైశ్యులచే వెలువడిన, వెలువడుచున్న పత్రికల ప్రదర్శనమును, విజయవాడ వాస్తవ్యులు భారతీయ వైశ్యపత్రికా సంపాదకులు "సంఘోద్ధారక" శ్రీ అన్నవరపు సుబ్బారావుగుప్తగారు ప్రారంభోత్సవము జరుపుదురు.

విజయవాడ వాస్తవ్యులు భారతీయ వైశ్యచారిత్రక పరిశోధన సమితిఅధ్యక్షులు "కవిపారదుషా" శ్రీ కొప్పర్తి రామారి సత్యనారాయణగారి రచన "విమలమంత్రి" (వైశ్యమంత్రిచరిత్ర) గ్రంథమును ఏలూరు వాస్తవ్యులు వర్తక ప్రముఖులు శ్రీ కాకి రామారావు శ్రేష్ఠిగారు ఆవిష్కరించెదరు. విందోర కార్యక్రమము ప్రతిరోజు రాత్రి గం. 8-30 నుండి జరుగును. రాజమండ్రి వాస్తవ్యురాలు, ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి నాళం వనజగుప్తగారి సంగీత కచేరి.

తెనాలి వాస్తవ్యులు "విద్యాదానకర్ణ" శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లగుప్త భాగవతార్ గారి "వాసవి" హరికథ శ్రీమతి గుండ సుందర వేణుమాంబ (విజయవాడ)గారి సంగీత కచేరి. మంచిర్యాల నాటకకళా సమితి సంగీత పాఠశాల విద్యార్థిని కుమారి గుండా కరుణామయి పాట కచేరి.

వరంగల్ వాస్తవ్యులు కుమారి జె. విజయ నృత్య ప్రదర్శనము కుమారి వేగు లక్ష్మి ఇందిర (ఖమ్మం) గారి వీణ వాద్యము, గాత్రము మంచిర్యాల నాటక కళా సమితి వారిచే "పునర్జన్మ" నాటక ప్రదర్శనము మంచిర్యాల బాలానంద సంఘంవారిచే "కరుణామయి" నాటక ప్రదర్శనము ఆదిలాబాదు మహిళా మండలివారు హిందీలో నాటికను ప్రదర్శించెదరు. దేవరకొండ వాస్తవ్యులు శ్రీ నీలజంగయ్య కవిగారు మరియు పి. సత్యనారాయణ (మంచిర్యాల) శ్రీ కన్యకా పరమేశ్వరీ బుర్రకథ మొదలగునవి జరుగును.

గుంటూరు వాస్తవ్యులువ్యాయామ కళోద్ధారకులు ఆచార్య శ్రీ గరెళ్ళ వీరరాఘవగుప్తగారి వ్యాయామప్రదర్శనము జరుగును.

పంచాయతీ స్థానాలలో విశ్వకర్మలకు ప్రాతినిధ్యం

కోటిఫలి, మార్చి 6

ఈ మధ్య జరిగిన విశ్వకర్మోద్ధారక సంఘ మహాసభకు ఉపన్యాసకర్తగా శ్రీ గానాల రాధాకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు.

లింగమూర్తిగారు సభను ప్రారంభించుచూ ఫిర్కా సంఘము చేయు పనులు, సంఘ ఐక్యతను, భావి కార్యక్రమములగూర్చి ఉపన్యసించారు. శ్రీ దాకోజు సూర్యనారాయణమూర్తిగారు, శ్రీ ఇంద్రగంటి లక్ష్మీనారాయణగారు, శ్రీ కేశవకుర్తి సత్యనారాయణమూర్తిగారు, సంఘాధ్యక్షులు మహామహులయిన పండిత గానాల రామమూర్తిగారు వారి రాజకీయ జీవితముతోపాటు స్వసంఘమునకు చేసిన సేవ, కృషినిగూర్చి ఉపన్యసించుచూ వారికి బోహార్లు అర్పించారు.

సభాధ్యక్షులు గానాల రాధాకృష్ణయ్యగారు ప్రాచీనకాలము నుండి [illegible]

నేటివరకు గ్రామాలలో నివసించుచూ గ్రామ పునరుద్ధరణగూర్చి కృషిచేయుచున్న విశ్వకర్మజులకు పంచాయతీ సంఘాలలో యీ సంఘీయులకు ఒక స్థానం కేటాయించుట గూర్చి ప్రభుత్వమునకు తెలియపరచుట చాలా అవసరమనియు యీ విషయములో సంఘీయులు కృషిచేయాలనియా, బంగారం ధరలు రోజుకురోజు విపరీతముగా పెరిగిపోవుటవలన బంగారపు పనివారికి పనులులేక చాలా బాధలు పడుచున్నారు కావున బంగారంధరలు తగ్గించి పనివారికిపనులుకల్పించవలసినదని ప్రభుత్వమును కోరవలయుననియు ప్రాచీన కాలమునుండి నేటివరకు విశ్వకర్మజులు దేశసౌభాగ్యమునుగూర్చి అనేక గ్రంథములు క్రోడీకరించుచూ సంఘచరిత్రను వారి అస్యశోపన్యాసములో ముచ్చటించారు. వివిధ గ్రామముల నుండి సుమారు 5 వందల మందిసభ్యులు సభకు విచ్చేసిరి. సుమారు వెయ్యి మందికి కమిటీ స్థలంలో భోజన వసతి ఏర్పాటు చేయడమయినది.

అగ్నిప్రమాదాల నివారణ

యువజన సంఘ కార్యకర్తలకు విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 6

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి వానిరెడ్డి సత్యనారాయణ యువజన సంఘాల కార్యకర్తలకు ఈదిగువ విజ్ఞప్తి చేస్తున్నారు.

వేసవి కాలంప్రారంభమవుతుంది అయితే కాలంతోపాటే ఈ సంవత్సరము మన రాష్ట్రములో అగ్నిప్రమాదాలు ప్రారంభమయినవి. శ్రీకాకుళం జిల్లాలో మందసా అగ్నిప్రమాదం, పిఠాపుర ప్రమాదాలు మరీహృదయ విదారకంగా వున్నవి. ఇప్పటికి జరిగిన అగ్నిప్రమాదాలలో నష్టపడిన బాధితులందరికి ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య తరపున సానుభూతి తెలుపుతున్నాం. యువజన సంఘాల కార్యకర్తలు ముందుకువచ్చి బాధితుల సహాయ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎండలు ముదిరిన కొలదీ అగ్నిప్రమాదాలు మరీ ఎక్కువయ్యే అవకాశం వుంది అందువలన పట్టణ గ్రామ యువజన సంఘాలు అగ్ని ప్రమాద నివారణ దళాలను వెంటనే నెలకొల్పవలసిందిగా కోరుచున్నాను. ఆ దళాలు వంటపూర్తి అవగానే నిప్పు ఆర్పివేయవలసిందిగాను, చుట్ట, బీడి, సిగరెట్లు త్రాగిపారవేయునప్పుడు ఆర్పివేయవలసిందిగాను, ప్రచారం చేయటం ద్వారాను ఇతర చర్యల ద్వారాను ప్రమాదాలు నివారించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవటం అవసరం. అప్పటికే ప్రమాదాలు జరిగినచోట మంటలనార్పివేయటంలోను బాధితులకు సహాయపడుటలోను సహాయపడవలసి యున్నది.

అందువలన పట్టణ, గ్రామ యువజన సంఘాలు ఈ విషయంలో కొరవతో కృషి చేయవలసిందిగాను, జిల్లా తాలూకా నాయకత్వాలు కూడా శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను.

భారత దర్శన యాత్ర

హైదరాబాద్, మార్చి 6

ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ యాత్రా స్పెషల్ నిర్వాహకులు శ్రీ వి. ఎల్. సుందరరావు యిలా వ్రాస్తున్నారు:

భారతదేశంలో నేడు పంచవర్ష ప్రణాళికలక్రింద అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. భారీ ఇరిగేషను ప్రాజెక్టులు మన భూములను సస్యశ్యామలం చేస్తున్నాయి. అనేక కొత్త పరిశ్రమలు దేశపు ఆర్థికాభ్యుదయ సాధనకు దోహదం చేస్తున్నాయి. నవభారత నిర్మాణ బృహత్కృషి జరుగుతున్న యీ తరుణంలో మన రైతులకు ఆ కృషి ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు, దేశంలోని చారిత్రక, సాంస్కృతిక, ధార్మిక ప్రాముఖ్యంగల కేంద్రాలను, గుడి, గోపురాలను సందర్శించే అవకాశం కల్పించేందుకూ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదరమున "ఆంధ్రప్రదేశ్ కిసాన్ యాత్ర" ఏర్పాటు చేయబడింది. ప్రత్యేక రైలు బండి 1960 ఏప్రిల్ ఒకటవ తేదీన హైదరాబాదు నుంచి బయలుదేరి ఉత్తర భారతదేశమంతటా పర్యటిస్తుంది. పర్యటన 65 రోజులు. పర్యటన కార్యక్రమంలో కాశ్మీరు, బదరీయాత్రలు కూడా చేరి వున్నాయి. ప్రయాణం అసక్తి జనకంగా చేసేందుకుగాను బొంబాయి, పూనా, ఢిల్లీ, కలకత్తా, లక్నో మొదలైన నగరాలలో స్థానిక ఆంధ్రసంస్థల ఆధ్వర్యం క్రింద సమ్మేళనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ ప్రయాణపు మధుర స్మృతులు చిరకాలం సజీవముగా వుండేందుకు సుప్రసిద్ధ సినీ కెమెరామన్ శ్రీ పి. గోపాలరావు గారిచే ఒక చలనచిత్రం తీయబడుతుంది. ఈ యాత్రా బృందంలో చేరదల్చుకున్నవారు "శ్రీ వి. ఎల్. సుందరరావు, 1-1-287/11 బాపూ నగర్, చిక్కడ్‌పల్లి, హైద్రాబాదు-20" అన్న చిరునామాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుప ప్రార్థన.

చేతివృత్తుల సహకార సంఘాల అభివృద్ధి

హైదరాబాదులోమార్చి 7 నుంచీ మూడురోజుల పాటు ప్రాంతీయ గోష్ఠి

హైదరాబాదు, మార్చి 6

చేతివృత్తుల సహకార సంఘాల అభివృద్ధిగురించి చర్చించే నిమిత్తం అఖిలభారత చేతివృత్తుల బోర్డు మార్చి 7వ తేదినుంచి మూడురోజులపాటు ఇక్కడ ప్రాంతీయగోష్ఠిని నిర్వహిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిన్నతరహా పరిశ్రమలు, ఎక్సైజుశాఖల మంత్రిశ్రీ కొండాలక్ష్మణ్ మార్చి 7వ తేదీ ఉదయం 10-15 గంటలకు జ్యూబిలీహాలులో గోష్ఠిని ప్రారంభిస్తారు.

చేతివృత్తుల సహకార సంఘాలు ఎదుర్కొంటున్న మార్కెటింగు, పరపతి సమస్యలు, ఆసహకార సంఘాల సభ్యులతో సహకార భావం కల్పించే విషయం తదితర విషయాలపై చర్చ జరుగుతుంది.

చేతివృత్తుల సహకారసంఘాల అభివృద్ధికి అఖిలభారత చేతివృత్తుల బోర్డు తలపెట్టిన కార్యక్రమంలో ఈ ప్రాంతీయగోష్ఠులనిర్వహణ ఒకభాగం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తలపెట్టినగోష్ఠులలో యిదిరెండవది. తొలిగోష్ఠి ఇంతకుముందు జైపూరులో జరిగింది.

సహకార సంఘాల విషయంలో సత్వరమే సర్వేలు జరపడం, సహకార సలహాసంఘాల స్థాపన తయారీ, చేతివస్తువులకు మార్కెటింగు సహాయం మొదలైన చర్యలను ఆసంస్థ అమలు జరుపుతున్నది.

అఖిలభారత చేతివృత్తుల బోర్డు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అధ్యక్షతన క్రింద 1952 నవంబరులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడింది. ఆబోర్డులో మొత్తం 32 మంది సభ్యులున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ, అనధికారులూ అందులో సభ్యులుగా ఉన్నారు.

చేతివృత్తుల సహకార సంఘాల అభివృద్ధికి తృతీయ ప్రణాళికలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాల పథకాలకు 1.5 కోట్లరూపాయలను ఆబోర్డు కేటాయించింది. అందులో రు. 1.35కోట్లరూపాయలు రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ, రాష్ట్రాలు పుదుచ్చేరీలకు చెందిన సహకార సంఘాల రిజిస్ట్రార్లు, పరిశ్రమల శాఖ లైరెక్టర్లు, అభివృద్ధి కమిషనర్లు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, అఖిలభారత ఖద్దరు సంఘాల ప్రతినిధులూ, చేతివృత్తులపట్ల ఆసక్తిగల ప్రముఖులు ఈగోష్ఠికి హాజరుకాగలరు.

.....

అహోబిలం క్షేత్రంలో మేలా

కర్నూలు, మార్చి 6

ఆళ్ళగడ్డ తాలూకా రుద్రవరం పంచాయతీ సమితి ఆధ్వర్యాన అహోబిల క్షేత్రంలో మేలా ఉత్సవాలు మార్చి 11,12,13 తేదీలలో జరుగును. "మేలా" ప్రారంభోత్సవము ప్రణాళికా శాఖా మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి ఆ సమావేశానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి అధ్యక్షత వహిస్తారు. 12 న పశు ప్రదర్శనమును జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజారావు ప్రారంభిస్తారు. 13 న నృత్యనాటిక, నాటక, ప్రదర్శనశాలలో గెలుపొందినవారికి, అటలపోటీలలో గెలుపొందిన వారికి వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి బహుమతులను బహుకరిస్తారు. దాదాపు 100 ప్రదర్శనశాలలు అన్ని రంగాలకు అవసరమగు శాలలు వచ్చాయనీ, మద్రాసునుండి నృత్యదర్శకుడు శ్రీ వి. కె. శర్మ; "రోజులు మారాయి" ఫేమ్ శ్రీ కె. యస్. రెడ్డి. కుమారి కమల సోదరీమణులు యింకా తదితర కళాకారులు; నటీనటులు పాల్గొంటున్నారని సమితి అధ్యక్షులు శ్రీ జి. తిమ్మారెడ్డి ప్రకటిస్తున్నారు.

13 న అహోబిలంలో ఉదయం జిల్లా గిరిజనమహాసభ జరుగునని, మహాసభను మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ప్రారంభిస్తారని కూడా శ్రీ తిమ్మారెడ్డి తెలుపుతున్నారు.

లైసెన్సులేని షరాబు దుకాణములు

మహబూబునగరం, మార్చి 6

ఈమధ్య కొన్ని మాసముల నుండి స్థానికములో సరాబు దుకాణముల సంఖ్య రోజురోజుకు పెరుగుచున్నట్లు తెలిసినది. ప్రస్తుతము గేరికోక దుకాణము ఏర్పడి తాగుబోతుల సంఖ్యను పెంచుచు అవినీతికి దారితీయుచున్నది. లైసెన్సులేని దుకాణములు చాలా వరకు ఉన్నట్టు తెలిసినది. జిల్లాపోలీస్ అధికార్లుగల ఈపట్టణములో లైసెన్సులేని షరాబుదుకాణములు ఉండుట విచారకరంపోలీసుఅధికార్లు ఈదుకాణదార్లనుగూర్చి శ్రద్ధవహించని ఎడల ప్రమాదముకాగలదు. పట్టణములో ఈమధ్య [illegible]తనము అవినీతి కొంగతనాలు హెచ్చు ఎరిగి ప్రజలకు ఇబ్బందికలుగుచున్నది. (స్వ.వి.)

విజయవాడ-మంగళగిరి సిటీ బస్ సర్వీస్

మంగళగిరి, మార్చి 6

పాటి కేశవరావుగారిలా తెలుపుచున్నారు:

విజయవాడవద్ద కృష్ణానదిపై వ్రిడ్జి నిర్మించిన తర్వాత. విజయవాడనుండి మద్రాస్‌కు బారీలద్వారా విధి విరామములేని వ్యాపారము సాగుచున్నది విజయవాడనుండి గుంటూరుకు ఆంధ్రప్రదేశ్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారి బస్‌సర్వీస్ నడుచుచున్నది. యీ రూట్ లో మధ్య మంగళగిరి యున్నది. మంగళగిరినుండి గుంటూరుకు 14 మైళ్ళు. విజయవాడకు 7 మైళ్లు దూరముగలదు. మంగళగిరి భారతదేశములో పేరెన్నికగన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రము. మంగళగిరి నుండి విజయవాడకుగల యీ 7మైళ్ళ దూరములో అనేక గొప్ప కంపెనీలు వున్నవి. అందులోముఖ్యమైనవి. క్రిష్ణా సిమెంట్ ఫ్యాక్టరీ, ఫ్యారీ కంపెనీ డిస్టిల్లరీస్, సిరామిక్ కంపెనీ, టి. బి. హాస్పటల్, ఇ. యల్. టి. డి.కంపెనీ బ్యారెట్ కంపెనీ, రిఫైన్డు ఆయిల్ కంపెనీగలవు. మరియు మంగళగిరి పరిసర గ్రామములు వాణిజ్య పంటలు మెండుగా పండించు చుండును. యీ రూట్‌లో రోజు కొన్ని వేలమంది కూలీలు, గుమాస్తాలు, వ్యాపారస్తులు బస్‌లలో సీటుదొరకక, రిక్షాలైన, కాలినడకన ప్రయాణములు సాగించుచున్నారు. గుంటూరు, విజయవాడ బస్‌లలో సరాసరి ప్రయాణీకులు జాస్తి అయినందున మధ్యలో మంగళగిరిలోని ప్రయాణీకులకు దాదాపు 50 శాతంప్రయాణీకులకు సీట్లుదొరకటము లేదు.

పసేలుగూడెపు ప్రాథమిక పాఠశాల

జనగామ, మార్చి 6

జనగామ తాలూకాలోని పసేలుగూడెము గ్రామములోని రైతులు ఉత్సాహంతో విరాళము సేకరించి ప్రభుత్వప్రణాళికాశాఖద్వారా నిర్మించుకొన్న పాఠశాల భవనమునకు గౌ॥ శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారు ఆంధ్ర. వ్యవసాయశాఖా మాత్యులు 28-2-60న ప్రారంభోత్సవము చేసిరి.

ఈ సందర్శనములో జరిగిన సమావేశమునకు వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలగు శ్రీమతి కనకరత్నమ్మ అధ్యక్షత వహించిరి. మండల కాం. అధ్యక్షులగు శ్రీ యం. శిద్ధయ్యగారు సన్మాన పత్రము సమర్పించిరి. భవన నిర్మాణమునకు సంబంధించిన నివేదిక స్థానిక పంచాయతీ అధ్యక్షులగు శ్రీ కె. సత్యయ్యగారు చదివిరి. శ్రీ జి. రామలింగముగారు ఎం-ఎల్-ఏ; శ్రీ బి. కేశవరెడ్డి ఎం-ఎల్-ఏ; శ్రీ డి. వెంకట్రాజయ్య మొదలగు పలువురు మాట్లాడిరి.

శ్రీ అమాత్యవర్యులు తమ ప్రారంభోపన్యాసములోగ్రామరైతుపెద్దలగు శ్రీ పెండ్లి బుచ్చియెల్లయ్య మరియు మంద యెల్లయ్య మొదలగు వారిని నిరక్షరాస్యులైనను ఈ మహత్తర కార్యక్రమమును పట్టుదలతో పూరించి ప్రారంభోత్సవము జరిపింప జేసుకొనుచున్నందులకు అభినందించుచు తమ ఆడపిల్లలందరిని అధిక సంఖ్యలో పాఠశాలకుపంపి బాలబాలికలందరిని విద్యావంతులుగా తయారు చేయించుటలో గట్టిశ్రద్ధచూచి ఆదర్శవంతులు కావాలని ఉద్బోధించిరి.

పశువుల ఆస్పత్రి ప్రారంభోత్సవం

(మా. వి.)

మంగళగిరి, మార్చి 6

యిచ్చటకు 8 మైళ్లలో యున్న మందడం గ్రామములో యీ రోజు మంగళగిరి పంచాయతీ సమితివారి ఆధ్వర్యమున నెలకొల్పబడుచున్న పశువుల ఆసుపత్రి ప్రారంభోత్సవము శ్రీ కె. వి. సుబ్బయ్య చౌదరిగారు జరిపిరి. శ్రీ గద్దె వెంకటరత్నయ్యగారు పతాక ప్రతిష్ఠజరిపి సభకు అధ్యక్షత వహించిరి.

మందడంలో హైస్కూలు. హాస్పటలు ఏర్పాటుచేయుమని కోరిరి. పశువుల హాస్పటలు భవన నిర్మాణమునకు శ్రీ మక్కెన బాపయ్యగారు 25 సెంట్ల భూమిని ఉచితముగాయిచ్చిరి.

శ్రీ కారుమంచి చౌదరిగారు భవన నిర్మాణమునకు కావలసిన సున్నము ఉచితముగా యిచ్చునట్లు హామీనము జేసిరి.

గ్రామస్తులు భవన నిర్మాణ ఖర్చు భరించుటకు సిద్ధముగావున్నట్లు పంచాయతీ అధ్యక్షులగు శ్రీ ఆలూరు నాగేశ్వరరావుగారు చెప్పిరి.

జిల్లాకు సమితి కార్య నిర్వాహక అధికారి శ్రీ యం. లింగేశ్వరరావుగారు యీ సంవత్సరము జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమములు వివరించిరి. అల్పాహార విందు అనంతరం శ్రీ ఆలూరు నాగేశ్వరరావుగారి అభివందన సమర్పణతో సభ విరమించింది.

మందస అగ్నిప్రమాదబాధితులకు సహాయం

హైదరాబాద్, మార్చి 6

శ్రీకాకుళం జిల్లాలోని మందస అగ్నిప్రమాద బాధితుల సహాయార్థం ప్రధానిసెహ్రూ రు.5వేల విరాళాన్ని పంపారు.

శాసన సభలో నాల్గు సార్లు కోరంలేని స్థితి

స్పీకర్ హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 6

తగినంత సంఖ్యలో సభ్యులులేరందువల్ల రాష్ట్ర శాసనసభలో నిన్న నాల్గు మార్లు కోరం బెల్ మ్రోగింపవలసి వచ్చినది.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత రెవెన్యూ మరియు జిల్లా పరిపాలన పద్దులపై సభచర్చను ప్రారంభించినది. కాని ఒక గంటతర్వాత సభలో కోరముకు తగినంత మంది సభ్యులులేరు. స్పీకర్ కాళోజీరావుగారు కోరమ్ మెయింటెయిన్ చేయడం కాంగ్రెస్ సభ్యుల బాధ్యత అని వారు సభలో ఉండాలని హెచ్చరించారు. ఇకముందు కోరమ్‌కు సరిపోయేంతమంది సభ్యులులేనిచో సమావేశాన్ని వాయిదా వేస్తామని సూచించారు. కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ సభ్యులకు విప్ జారీ చేయాలని అన్నాడు.

యు. ఎస్. నౌకాదళ విమాన ప్రమాదం

కాటన్‌జరో, మార్చి 6

గ్రీనుసుండి నేపుల్స్‌కు వెళ్ళుచున్న యుద్ధ రెడ్ ప్లేట్సు నౌకాదళ విమానం యిక్కడ కూలిపడినది. అయితే దీనిలోగల 19మంది ఫారాచూట్ ద్వారా సురక్షితంగా నేలపై దిగారు.

రాష్ట్ర స్వతంత్ర పార్టీ

హైదరాబాద్, మార్చి 6

రంగా భవన్‌లో మార్చి 10 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నూతన నాయకుల్ని ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనడానికి స్వతంత్ర పార్టీ ఎం. ఎల్. ఏ. లు., ఎం. ఎల్. సి. ల సమావేశం జరుగుతుంది.

వార్ధాకు సర్వోదయ ఆరోగ్య యాత్ర

హైదరాబాద్, మార్చి 6

పోచంపల్లిలోనిన్న ప్రారంభింపబడిన సర్వోదయ ఆరోగ్య యాత్రికుగాను గవర్నర్ సచార్ రు. 5 వేల విరాళాన్నిచ్చారు. దీనిపై ఉత్తర ప్రదేశ్ గవర్నర్ వి. వి. గిరి రు. 100 విరాళమిచ్చారు. మార్చి 25వ తేదీన యాత్రికులు వార్ధాకు చేరుకొంటారు.

బస్సుప్రమాదంలో 10 మంది మృతి

మెక్సికో, మార్చి 6

ఉత్తర మెక్సికోలోని టొరొయిన్ సమీపంలో ఒక పెట్రోలు డిపో వద్ద బస్సు ప్రమాదానికి గురి అయి పదిమంది చనిపోయారు. ఈ చనిపోయిన వారిలో ఎనిమిదిమంది పిల్లలు కలరు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడినారు.

ప్రకటన

(తెలంగాణా జిల్లాలు)

పోలీసు కానిస్టేబిల్సు వుద్యోగాలకొరకు దరఖాస్తుదారులు 15-3-1960 తేదీ వుదయము 10 గంటలకు మహబూబునగరు, నల్లగొండ, వరంగల్లు, కరీంనగరు, ఆదిలాబాదు, సంగారెడ్డి (మెదకుజిల్లా) నిజామాబాదు, ఖమ్మంమెట్టు జిల్లాపోలీసు ఆఫీసుకార్యాలయములలోనున్న, హైదరాబాదు పోలీసు డిప్యూటీకమీషనరు (హెడ్‌క్వార్టర్సు) సికింద్రాబాదులో ప్రభుత్వ రైల్వేపోలీసు కార్యాలయములోనున్న, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు కమాండెంట్ల కార్యాలయములలో, చంద్రాయినిగుట్ట (హైదరాబాదు,) మామ్నూరు (వరంగల్) లలో ఇంటర్‌వ్యూచేయబడుదురు.

వారు తమఅర్జీలతోపాటు వయస్సు, వాసస్థానము, విద్యలను గురించిన సర్టిఫికెట్లను దీనికొనిరావలయును. అర్జీదారులు ఎత్తులో 5' 6" కంటె తక్కువవుండకూడదు. పూర్తి పూపిరిపీల్చినపుడు, కనీసము 2" విస్తరింపు కలిగి, రొమ్ముఖాలత 34" వుండవలయును. మూడవఫారము లేక 8 వ తరగతి వరకు చదివివుండవలయును. వయస్సులో 18 సంవత్సరములకుపైగా 26 సంవత్సరములకు లోపుగా వుండవలయును.

మాజీసైనికులుగావున్న వారు వారి సైనికవుద్యోగకాలము తీసివేయగా 26 సంవత్సరములకు లోపుగా వుండవలయును.

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసుబటాలియన్ల వుద్యోగాలు:-

తెలుగు లేక వురుగు వ్రాయను, చదువను తెలిసిన దరఖాస్తుదారులు వుద్యోగానికి అర్హులు. వారు పైన చెప్పబడిన యోగ్యతలుకలిగి వుండవలయును.

షరా:- (i) ఆదిమనివాసులైనవారు లేక కొండజాతులకు చెందిన అర్జీదారులు 5' 3" ఎత్తుగలవారు, వేరువిధముగా యుక్తముగా వున్న యెడల అర్హులు.

(ii) తెలంగాణా ప్రదేశములో నివాసస్థల సర్టిఫికెట్లుగలవారు 30 సంవత్సరముల వయస్సు వరకు తీసికొనబడుదురు.

(iii) తెలంగాణా ప్రదేశములో వుద్యోగముకొరకు అర్జీదారులు తెలంగాణా ప్రదేశములో 15 సంవత్సరములు నివాసము చేసి వుండవలయును.

జె. యస్. సల్దానా

అసిస్టెంటు యిన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు,

ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు.

ప్రకటన

పురపాలకసంఘం కామారెడ్డి

కామారెడ్డి యొక్క గంజు ఆవరణలో ఉన్న ప్లాటులు దుకాణములు కట్టుకొనుటకై వేలము చేయబడును.

ప్రజలందరకు తెలియచేయడమేమనగా కామారెడ్డి గ్రామగంజు ఆవరణలో ఉన్న ప్లాటులను దుకాణములు కట్టుకొనుటకు అవుసరములు ప్లాటులను తేది 17-3-1960 గం॥ 3 లకు వేలము చేయబడుచున్నది. కావున ఇట్టివేలములో అవుసరమువున్నవారు ఏర్పరచిన తేదినాడు సరియగు సమయములోవచ్చి వేలముపాట పాడవచ్చును. మంచి తరుణము జారవిడువకూడదు. ఈ వేలంలో ఎవరిపాట ఎక్కువ మొత్తములో ఉండునో వారిపైనే వేలం విడువబడును.

వేలం పాట యొక్క నిబంధనలు:

(1) వేలం పాటపాడువారు ముందుగా ధరావతు రూ. 100/- వుంచవలయును.

(2) వేలం ముగిసినపిదప వేలము చేయబడిన మొత్తములో ప్లాటును కొన్నవారు అదేరోజున సగమురూపాయిలు చెల్లించవలయును. మిగతా రూపాయిలు (15) దినములలో కట్టి దఫ్తర్ నుండి ఆ ప్లాటుల యొక్క రజిష్టర్ పొందవలయును. రజిష్టర్ మరియు ఇతరఖర్చులు ప్లాటునుకొన్నవారు భరించవలసియుండును. ఒకవేళ గడువులోపల రూపాయిలు చెల్లించకపోతే అట్టి ప్లాటులను తిరిగి వేలముచేయబడును. అట్టి వేలములో తక్కువ వచ్చినచో ధరావతు రూపాయలలో సహా నష్టమును మొదలుకొన్న వారివద్ద వసూలుచేయబడును.

నేటి రాత్రి నేటి రాత్రి

చంద్రికా పిక్చర్స్ వారి

శ్రీకృష్ణ రాయబారం

(తెలుగు)

తారాగణం: రఘురామయ్య, సంధ్య, గుమ్మడి, హేమలత, రాజనాల, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, ఎ. వి, సుబ్బారావు.

రహత్ & చిత్ర

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటలు:- 6-00 మరియు 9-30 గం